# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

3rd ANNIVERSARY

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 17 అక్టోబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 259 / పేజీలు : 8 / వెల : రూ.5/-




శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్..



## వైకాపా నేత సజ్జలకు మంగళగిరి పోలీసుల నోటీసులు

- తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి
- కేసులో విచారణకు రావాలి
- గురువారం ఉదయం 10.30 గంటలకు
- విచారణకు హాజరుకావాలని స్పష్టం
- సజ్జల విదేశాలకు వెళ్లకుండా ఇప్పటికే
- లుక్అవుట్ నోటీసులు జారీ

వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డికి మంగళగిరి రూరల్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు. గురువారం ఉదయం 10.30 గంటలకు విచారణకు హాజరుకావాలని స్పష్టం చేశారు. వైకాపా అధికారంలో ఉండగా 2021 అక్టోబర్ 19న ఆ పార్టీకి చెందిన మూకలు తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడికి పాల్పడ్డాయి. దీనిపై కేసు నమోదు కావడంతో ఇప్పటికే పలువురు వైకాపా నేతలను పోలీసులు విచారించారు. ఈ కేసులో సజ్జల ప్రమేయం ఉందని గుర్తించిన పోలీసులు ఆయన

..2వ పేజీలో

# వార్తలు వ్రాస్తే ఏమైతది..?

## ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగినా.. భవనం కట్టుకుంటే తప్పేంటి..?

- అడిగే వారు ఎవరూ...నోటీసులు ఇస్తే భయపడాలా..?
- ఏమైనా ఉంటే కార్పొరేట్ వాళ్ళు చూసుకుంటారు...!
- మామూళ్ల' తో అందరి నోళ్ళకు తాళం వేశా..!
- మాజోలికి వస్తే కేసులు పెట్టి లోపల వెయిస్తా..!
- బెదిరింపులకు పాల్పడుతున్న అక్రమార్కుడు..?



ఏజెన్సీపై కార్పొరేట్ సంస్థల కన్ను..!



అక్రమమే అయిన... అంతా సక్రమమే..!



ఏజెన్సీలో అక్రమానికే మక్కువెక్కువ..?



**మణుగూరు అక్టోబర్ 16 సూర్య న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామ పంచాయితీ పరిధిలోని 314 సర్వే నెంబర్లో అశోక్ నగర్ ప్రధాన రహదారి వెంబడి ఏజెన్సీ చట్టం 1/70 యాక్టుకు విరుద్ధంగా ఓ గిరిజనేతరుడు జి ప్లస్ 3 భవనం నిర్మాణం చేసి కార్పొరేట్ సంస్థ నిర్వాహకులతో ఒప్పందం చేసుకొని ఏర్పాటు చేసిన విషయం పాఠకులకు విధితమే. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామ పంచాయితీలో జి ప్లస్ 2 వరకు అనుమతులు ఉన్నాయి. కానీ ఓ గిరిజనేతరుడు నిబంధనలు ఉల్లంఘించి జి ప్లస్ 3 భవనం నిర్మించి కార్పొరేట్ వస్త్ర సముదాయనికి లీజ్ కు ఇవ్వడంతో స్థానిక చిరు వస్త్ర వ్యాపారులు నష్టపోతారని ప్రారంభించిన నాటి నుండి వ్యతిరేకంగా పలు పత్రికలలో కథనాలు వెలువడ్డాయి.అందుకు భవనం యజమాని స్పందిస్తూ.. వార్తలు వ్రాస్తే బయపడాలా.. ఇక్కడే పుట్టి పెరిగాను, పాత షెట్టర్ కూలగొట్టి జి ప్లస్ 3 భవనం నిర్మించాను. దానికి సంబంధించిన అన్ని అనుమతులు ఉన్నాయి. అడిగే వారు ఎవరూ.? నేనేమి తప్పు చేయట్లా.! ఈ మాత్రం దానికే వార్తలు వ్రాస్తారా.! వ్రాస్తే వచ్చి అడిగే వారు ఎవరూ.? ఎవరెవరో వస్తారు. గిరిజన సంఘం, ఆ సంఘం, ఈ సంఘం అంటూ వచ్చి ఫోటోలు తీసుకుంటున్నారు. ఏమైతది.? అడ్డంకులు సృష్టించాలని చూస్తే పోలీసులకు ఫిర్యాదు చేసి లోపల వెయిస్తా.. అంటూ బిల్డింగ్ యజమాని ప్రత్యక్షంగా కొందరిని భయభ్రాంతులకు గురిచేసిన సందర్భాలు ఉన్నాయి.


**నోటీసులు ఇస్తే భయపడాలా...?** మండల పరిధిలోని సమితిసింగారం గ్రామ పంచాయితీ సెక్రటరీ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి గిరిజనేతరుడు జి ప్లస్ 3 భవంతి నిర్మాణం చేపట్టినందుకు నోటీసులు జారీ చేశారు. మీ దగ్గర ఉన్న డాక్యుమెంట్లు తీసుకురావాలని నోటీసులో పేర్కొన్నట్లు అధికారి తెలిపారు. నోటీసులు ఇచ్చి రోజులు గడుస్తున్నా సదరు యజమాని నుండి స్పదనలేక పోవడమే కాకుండా నోటీసును బుట్టదాఖలు చేసినట్టు తెలుస్తోంది. నోటీసులు ఇస్తే భయపడాలా.? మా దగ్గరకు వచ్చి అడిగే వారు ఎవరూ.? అంటూ ఆయన అనుచరగణం అధికారులకు సవాల్ ఇసురుతున్నట్లు బాహాటంగా చర్చించు కుంటు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**కార్పొరేట్ వాళ్ళు చూసుకుంటారు:-** చట్ట విరుద్ధంగా ఏర్పాటు చేసిన కార్పొరేట్ షాపింగ్ మాల్ కు అన్ని అడ్డంకులే ఎదురవుతున్నాయి. నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసుకోవాల్సిన భారీ వస్త్ర సముదాయనికి ఫైర్ షేఫ్టీ, పార్కింగ్ లేకపోవడంతో వాహన దారులు పార్కింగ్ ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఈ భవనం ప్రక్కన సైడ్ డ్రైనేజీ లేకుండా రహదారిని ఆక్రమించి బహుళ భవనం నిర్మించారు. ఈ విషయాలపై భవన నిర్వహకుడిని అడిగితే అంతా కార్పొరేట్ వాళ్ళు చూసుకుంటారని నిర్లక్ష్యంగా సమాధాన మిస్తున్నారు. చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తూ, సైడ్ డ్రైనేజీని ఆక్రమించిన ఆ గిరిజనేతరుడిపై అధికారులు మౌనం వహించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఎక్కడికక్కడ సెట్ చేశా:-** ఏజెన్సీలో 1/70 చట్టాలను తుంగలో తొక్కి జి ప్లస్ 3 భవనం నిర్మించడానికి ఇబ్బందులు రాకుండా సామ, ధాన, బేదా, దండోపాయాలతో ఎవరెవరికి ఏమి చేయాలో అన్ని సెట్ చేశానని బాహాటంగానే చర్చించిస్తున్నారు. కింద స్థాయి నుండి పై స్థాయి వరకు ఏమేమి చేయాలో చేశానని చెప్పడం విడ్డూరంగా ఉంది. తిలపాపం తలా పిడికెడు అన్న చందంగా ఓ గిరిజనేతరుడు చెప్పే మాటలకు మండల ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

**ఆ అధికారికి ఏమి తెలియదు:-** కిందస్థాయి అధికారులు తప్పు చేస్తే పై

..2వ పేజీలో



## భారీ వర్షాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు
- వర్ష ప్రభావిత జిల్లాల్లోని పరిస్థితులను నివేదించాలి
- విజయనగరం జిల్లా గుర్లలో అతిసారంతో ఐదుగురి మృతిపై సీఎం విచారం వ్యక్తం

2



## పేలిన పెట్రోల్ ట్యాంకర్.. 90 మందికి పైగా మృతి

నైజీరియాలో పెను విషాదం చోటుచేసుకుంది. పెట్రోల్ ట్యాంకర్ పేలి 90 మందికి పైగా మృతిచెందారు. జిగావా రాష్ట్రంలోని మజియా పట్టణంలో మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ ఘటన చోటుచేసుకుంది. కనో నుంచి బయల్దేరిన ఓ పెట్రోల్ ట్యాంకర్ అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో ప్రమాదానికి గురైంది. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో హైవేపై బోల్తా పడింది.

### తెలంగాణ కేబినెట్ విస్తరణ.. కౌన్ బనేగా మినిస్టర్..

# రేసులో ఉన్నది వీరేనా..?


తెలంగాణ కేబినెట్ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ దృష్టి పెట్టింది

## లాబీయింగ్ మొదలుపెట్టిన ఆశావహులు

- తమ సీనియారిటీ పరిగణించాలంటూ హైకమాండ్‌కి సంకేతాలు
- గత డిసెంబరులో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది
- సీడబ్ల్యూసీ సమావేశంలో పాల్గొననున్న రేవంత్‌రెడ్డి..
- కేబినెట్ విస్తరణపై హైకమాండ్‌తో చర్చించనున్నట్లు తెలుస్తోంది
- కేబినెట్ విస్తరణపై ఆశావహుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి

2లో

గత డిసెంబరులో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. ఆ సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు మరో 11 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ త్వరాత మంత్రి వర్గ విస్తరణ త్వరలో జరుగుతుందని గత కొన్ని నెలలుగా ప్రచారం జరుగుతున్నప్పటికీ జమ్మ కశ్మీర్, హర్యానా ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పెద్దలు ఎన్నికల బిజీలో ఉండిపోయారు. దాంతో వారు రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణను పెద్దగా పట్టించుకోలేదు. అయితే ఆ రాష్ట్రాల ఎన్నికలు పూర్తవడంతో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్తున్నారు. ఇటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, శ్రీధర్ బాబు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సహా ముఖ్య నేతలు కూడా ఢిల్లీ వెళుతుండటంతో కేబినెట్ విస్తరణపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. సీడబ్ల్యూసీ సమావేశంలో పాల్గొననున్న రేవంత్‌రెడ్డి.. కేబినెట్ విస్తరణపై హైకమాండ్‌తో చర్చించనున్నట్లు తెలుస్తోంది. మరో నలుగురికి కేబినెట్‌లో అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తోందని ఈసారి విస్తరణలో ఉత్తర



తెలంగాణ కేబినెట్ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ దృష్టి పెట్టింది. నెలాఖరులోపే ఈ ప్రక్రియ పూర్తి కానున్న నేపథ్యంలో ఆశావహులు లాబీయింగ్ మొదలు పెట్టారు. తమ సీనియారిటీ, సిన్సియారిటీ పరిగణించాలంటూ హైకమాండ్‌కి సంకేతాలు పంపుతున్నారు.

తెలంగాణ జిల్లాలకు ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉందని ప్రచారం ఊపందుకుంది. దీంతో కేబినెట్ విస్తరణపై ఆశావహుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. తాజాగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

### ఉచిత ఇసుక విధానంపై ఫిర్యాదులు..

## సీఎం చంద్రబాబు ఆగ్రహం

- ఎన్డీయే ప్రభుత్వం ఉచిత ఇసుక లక్ష్యం నెరవేరి తీరాలి
- ఉచిత ఇసుక విధానంపై అమాత్యులతో ఆయన కీలకంగా చర్చించారు
- 10 రోజుల్లో మార్పు రాకుంటే ఉపేక్షించనని స్పష్టం
- ఏ స్థాయిలో తప్పు జరిగినా కఠిన చర్యలు ఉంటాయి
- రాష్ట్రంలో ఇసుక విరివిగా దొరకాలి
- అన్ని బంధనాలు తొలగించి, రవాణా, తవ్వకం ఛార్జీలు కూడా
- వీలైనంత తక్కువ ధర ఉండేలా చర్యలు
- ఇసుక తవ్వుకుని తీసుకెళ్తే రుసుము వసూలు చేయవద్దు
- ఇసుక అక్రమాలు జరగకుండా ఇన్‌ఛార్జి మంత్రులు బాధ్యత తీసుకోవాలి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**అమరావతి:** ఎన్డీయే ప్రభుత్వం ఉచిత ఇసుక లక్ష్యం నెరవేరి తీరాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు తేల్చి చెప్పారు. కేబినెట్ సమావేశం అనంతరం ఉచిత ఇసుక విధానంపై అమాత్యులతో ఆయన కీలకంగా చర్చించారు. ఉచిత ఇసుక విధానం ఫిర్యాదులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం.. 10 రోజుల్లో మార్పు రాకుంటే ఉపేక్షించనని స్పష్టం చేశారు. ఏ స్థాయిలో తప్పు జరిగినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలో ఇసుక విరివిగా దొరకాలన్నారు. అన్ని బంధనాలు తొలగించి, రవాణా, తవ్వకం ఛార్జీలు కూడా వీలైనంత తక్కువ ధర ఉండేలా చర్యలు తీసుకుంటూ ఉచిత ఇసుక అందించి తీరాలని తేల్చి చెప్పారు. ఇసుక తవ్వుకుని తీసుకెళ్తే రుసుము వసూలు చేయవద్దని సీఎం ఆదేశించారు. ఇసుక అక్రమాలు జరగకుండా ఇన్‌ఛార్జి మంత్రులు బాధ్యత తీసుకోవాలన్నారు.



సూర్య



## తెలంగాణ కేబినెట్ విస్తరణ..

# కౌన్ బనేగా మినిస్టర్.. రేసులో ఉన్నది వీరేనా..?

**(మొదటిపేజి తరువాయి)** చేసిన వ్యాఖ్యలతో కేబినెట్ విస్తరణ ఇక ఎంతో దూరంలో లేదన్నది స్పష్టమైంది. కేబినెట్ విస్తరణపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలతో ఆశావహులు అలర్టయ్యారు. మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైనట్లు ప్రచారం జరుగుతుండడంతో వారి ప్రయత్నాలు మరింత ముమ్మరం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి సీనియర్ నాయకుడు ప్రేమ్ సాగర్ రావుతో పాటు, వివేక్, వినోద్ సోదరులు రేసులో ఉన్నారు. దీంతో ముందే వారికి చెక్ పెట్టేందుకు సీనియర్ కాంగ్రెస్ నేతగా మంత్రి పదవి ఆశిస్తున్నానని మీడియా ముందు కుండబద్దలు కొట్టారు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు. అయితే మంత్రి పదవి ఎవరికివ్వాలనేది అధిష్ఠానం చూసుకుంటుందని హైకమాండ్‌పై తన విధేయతను కూడా తెలియజేశారు. ఇటు ప్రేమ్ సాగర్ రావుకి కౌంటర్‌గా వివేక్, వినోద్ సోదరులు ఢిల్లీ స్థాయిలో మంత్రి పదవి కోసం ఎవరికి వారు లాబీయింగ్ చేస్తున్నారు. ఇప్పటికే వివేక్ తనయుడికి పెద్దపల్లి ఎంపీగా అవకాశం రావడంతో కాకా ఫ్యామిలీ కోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని వినోద్ నేరుగా సోనియాగాంధీ స్థాయిలోనే ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే తనని కాకా ఫ్యామిలీ కోటాలో పరిగణించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవల కాకా వెంకటస్వామి జయంతి వేడుకలో చెప్పటం.. అయితే మంత్రి వర్గ విస్తరణలో కాకా ఫ్యామిలీ కోటా అయిపోయిందని సీఎం రేవంత్ చమత్కరించడం జరిగింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి గెలిచిన సీనియర్ నాయకుల్లో మాజీ మంత్రి ప్రస్తుత బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మంత్రి వర్గవిస్తరణలో ముందు వరుసలో ఉన్నారు. ఈ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన నలుగురు ఎమ్మెల్యేలలో సుదర్శన్ రెడ్డి సీనియర్ కావడంతో పాటు వై.యస్ హయాంలోనే మంత్రిగా పనిచేసిన అనుభవం ఉండటంతో ఆయనకు పోటీ పెద్దగా లేకపోవడం కలిసి వస్తోంది. మొత్తానికి ఈ సారి కేబినెట్ విస్తరణ జరుగుతుందని బలమైన సంకేతాలు వస్తున్న నేపథ్యంలో అమాత్య యోగం ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి.

## వైకాపా నేత సజ్జలకు మంగళగిరి

# పోలీసుల నోటీసులు

**(మొదటిపేజి తరువాయి)** విదేశాలకు వెళ్లకుండా ఇప్పటికే లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. పార్టీ కార్యాలయంపై దాడి కేసులో వైకాపా నేతలు లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాశ్, తలశిల రఘురామ్‌లను ఇప్పటికే ఫలు దఫాలుగా పీఎస్‌కు పిలిపించి విచారించారు. కేసు కొలిక్కి వస్తున్న నేపథ్యంలో దాడి ఘటనలో ప్రమేయం ఉన్న ముఖ్య నాయకులను విచారించేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా సజ్జలకు నోటీసులు జారీ చేశారు.


# భారీ వర్షాలపై సీఎం చంద్రబాబు సమీక్ష..

### అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు

### వర్ష ప్రభావిత జిల్లాల్లోని పరిస్థితులను నివేదించాలి

### విజయనగరం జిల్లా గుర్లలో అతిసారంతో

### ఐదుగురి మృతిపై సీఎం విచారం వ్యక్తం



**అమరావతి:** భారీ వర్షాలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఆకస్మిక వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, చిత్తూరు సహా పలు జిల్లాల్లో వర్షాలపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. వర్ష ప్రభావిత జిల్లాల్లోని పరిస్థితులను నివేదించాలని సూచించారు. విజయనగరం జిల్లా గుర్లలో అతిసారంతో ఐదుగురి మృతిపై సీఎం విచారం వ్యక్తం చేశారు. మంగళవారం ఒక్కరోజే నలుగురు మృతి చెందారన్న సమాచారంపై ఆరా తీశారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో బాధితుల పరిస్థితి, చికిత్స వివరాలు తెలుసుకున్నారు. అన్నమయ్య జిల్లాలో ఆలయ ధ్వంసం ఘటనను ఖండించారు. కదిరినాథునికోట అభయాంజనేయస్వామి ఆలయంపై దాడిపై విచారణకు ఆదేశించారు. సమగ్ర విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## పేలిన పెట్రోల్ ట్యాంకర్..

# 90 మందికి పైగా మృతి

ఈ విషయం తెలుసుకున్న కొంతమంది స్థానికులు ఇంధనం కోసం ట్యాంకర్ వద్దకు వెళ్లారు. వారు పెట్రోల్ తీసుకుంటుండగా ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగి ట్యాంకర్ ఒక్కసారిగా పేలిపోయింది. ఈ ఘటనలో 94 మంది మృతిచెందినట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు. మరో 50 మంది వరకు గాయపడ్డారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. ట్యాంకర్‌కు దూరంగా ఉండమని ప్రజలను హెచ్చరించినప్పటికీ ఎవరూ వినిపించుకోలేదని, ఒక్కసారిగా ఎగబడటంతో మృతుల సంఖ్య భారీగా ఉందని అధికారులు చెబుతున్నారు.



## ముగిసిన ఏపీ క్యాబినెట్ భేటీ..

# పలుకీలక పాలసీలకు ఆమోదం

**అమరావతి:** ఏపీ క్యాబినెట్ సమావేశం ముగిసింది. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షన జరుగుతున్న ఈ భేటీ పలు కీలక అంశాలపై చర్చిం చారు. ప్రభుత్వ శాఖలు ఇచ్చిన ప్రతిపా దనలపై చర్చ జరిగింది. వరద ప్రభా విత ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్లో స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపు, చెత్త పన్ను రద్దు, ఆల యాల పాలక మండళ్ల నియామకంలో చట్ట సవరణ, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, నూతన పారిశ్రామిక విధానం, కొత్త మున్సిపాలిటీల్లో పోస్టుల భర్తీ తదితర అంశాలపై సీఎం, మంత్రులు చర్చించారు. ఏపీ క్లీన్ ఎనర్జీకి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2024–29 రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి పాలసీ 4.0కు ఆమోదముద్ర వేసింది. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పారిశ్రామిక పాలసీని రూపొందిం చారు. ప్రోత్సాహకాలను ఎస్క్రో ఖాతా లో వేసేలా పాలసీని తీసుకువచ్చారు. ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్‌పై రాష్ట్ర మంత్రివర్గంలో చర్చ సాగింది. నూతన ఎంఎస్ఎంఈ పాలసీకి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2030 నాటికి ఇంటింటికీ పారిశ్రామికవేత్త అంశంతో ఎంఎస్ఎంఈ పాలసీని తీసుకొచ్చింది. ఎలక్ట్రానిక్ పరిశ్రమలను ప్రోత్సహించేలా కొత్త పాలసీపై చర్చ సాగింది. మల్లవెల్లి పారిశ్రామిక పార్కులో 349 మందికి భూకేటాయింపులపై మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. డ్రగ్స్ నియంత్రణ, ధరల నియంత్రణపై మంత్రుల కమిటీల నియామకంపై చర్చ సాగుతోంది. ఉద్యోగాల కల్పనపై మంత్రుల కమిటీ నియామకంపైనా చర్చించారు. అమరావతి కేంద్రంగా ఏపీ యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుపై నిర్ణయం తీసుకోనున్నారు. చెత్తపన్ను రద్దుపైనా క్యాబినెట్ తీర్మానం చేయనుంది.

## 16వ శతాబ్దం నాటి ఆంజనేయస్వామి

# ఆలయం ధ్వంసం..

### సీఎం చంద్రబాబు సీరియస్

**అన్నమయ్య జిల్లాలో కొందరు గుర్తు తెలియని దుండగులు 16వ శతాబ్ధం నాటి పురాతన దేవాలయాన్ని ధ్వంసం చేశారు. స్థానికులు నిత్యం పూజలు చేసే ఆ దేవాలయాన్ని రెండు రోజుల క్రితం దుండగులు నేలమట్టం చేసేందుకు యత్నించారు..**



**చిత్తూరు :** అన్నమయ్య జిల్లా మొలకల చెరువు మండలంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంపై గుర్తు తెలియని దుండగులు దాడి చేశారు. కదిరి నాయిని కోట పంచాయతీలోని కనుగొండ అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయాన్ని ధ్వంసం చేశారు. శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయాన్ని రెండ్రోజుల క్రితం గుర్తుతెలియని దుండగులు చేతిలో ధ్వంసం చేసే ప్రయత్నం జరిగిందని స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కనుగొండ అటవీ ప్రాంతంలో 16 వ శతాబ్దంలో నిర్మించిన రాయస్వామి ఆలయంపై సోమవారం రాత్రి దాడి జరిగినట్టు తెలుస్తోంది. అటవీ ప్రాంతంలో రాతిబండ పై చెక్కి ఉంచిన ఆంజనేయ స్వామి విగ్రహం ఉన్న ప్రాంతాన్ని 12 ఏళ్ల కిత్రం మొలకల చెరువు వాసి విద్యాసాగర్ నిర్మించారు. అప్పట్నుంచి ఆలయంలో పూజలు కొనసాగుతుండగా రెండు రోజుల క్రితం ఆంజనేయస్వామి ఆలయాన్ని ధ్వంసం చేసే ప్రయత్నం జరిగింది. ఈ ఆలయాన్ని నేలమట్టం చేసేందుకు దుండగులు ఆలయగోడలకు రంధ్రాలు పెట్టి, పేల్చే ప్రయత్నం చేసినట్లు స్థానికులు గుర్తించారు. పునాదులతో పాటు ఆలయాన్ని పెకిలించే ప్రయత్నం జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళవారం మొలకలచెరువు పీఎస్‌లో ఆర్ఎస్ఎస్, వీ హెచ్ పీ, బిజెపి ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. దీనిపై మొలకల చెరువు పీఎస్‌లో కేసు నమోదైంది. ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం కూడా సీరియస్ గా స్పందించడంతో ఆలయాన్ని ధ్వంసం చేసేందుకు ప్రయత్నం చేసిన దుండగుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఆలయం ధ్వంసం ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. దాడికి పాల్పడిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆదేశించారు.

# ఏపీలో మద్యం ధరల వివరాలు

ఆంధ్రప్రదేశ్‌లో నేటి నుంచి కొత్త మద్యం పాలసీ అమలులోకి వచ్చింది. కూటమి ప్రభుత్వం మద్యాన్ని ప్రవేట్ పరం చేసింది. తాజాగా షాపుల్లో నాణ్యమైన మద్యం బ్రాండ్లు చాలా అందుబాటులోకి వచ్చాయి. షాపుల్లో నూతన మద్యం ధరల వివరాలు తెలుసుకుందాం పదండి....




**ఏపీలో మద్యం ధరల వివరాలు ఇవిగో.. ఏ బ్రాండ్ ఎంతంటే..** ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చినట్లుగానే.. కూటమి సర్కార్ పాత మద్యం పాలసీని రద్దు చేసి.. కొత్త మద్యం విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఈ షాపులు దక్కించుకునేందుకు ఓ రేంజ్‌లో అప్లికేషన్స్ వచ్చాయి. లాటరీ ద్వారా షాపుల కేటాయింపు కూడా జరిగింది. బుధవారం నుంచి కొత్త షాపులు ఓపెన్ అయ్యాయి. ప్రతి మద్యం దుకాణంలోనూ ప్రీమియం బ్యాండ్స్ అందుబాటులోకి వచ్చాయి. ఏపీలో కొత్త మద్యం ధరలపై తాజాగా స్పష్టత వచ్చింది.

**ధరలు :** రాయల్ ఛాలెంజర్స్ విస్కీ క్వార్టర్ రూ.230, 8 PM విస్కీ క్వార్టర్ రూ.230, ఆఫీసర్స్ ఛాయిస్ విస్కీ క్వార్టర్ రూ.150, Mc Dowwels No1 విస్కీ క్వార్టర్ క్వార్టర్ రూ.180, హార్సెస్ సెలెక్టెడ్ విస్కీ 180 ఎం.ఎల్ రూ. 130 ఉంది. ఇదే బ్రాండ్ 750 ఎం.ఎల్ రూ. 750 గా రేటు నిర్ణయించారు. నేవీ బ్లూ క్లాసిక్ విస్కీ ధర.. 180 ఎం.ఎల్ రూ. 150, ఓల్డ్ టైమర్ బ్లూ క్లాసిక్ విస్కీ రేటు రూ. 750 ఎం.ఎల్ రూ. 490 ఉంది. బ్రాండ్‌ను బట్టి రేట్స్ ఉన్నాయి.. బ్రాందీ విషయానికి వస్తే.. మాన్సిన్ హౌస్ క్వార్టర్ రూ.240, కైరోన్ రేర్ బ్రాందీ 180 ఎం.ఎల్ ధర రూ.. 300గా ఉంది. నెపోలియన్ సెయింట్ బ్రాండ్ విస్కీ ధర 750 ఎం.ఎల్.. రూ. 1180గా నిర్ణియంచారు. ఇక వోడ్కా మ్యాజిక్ మూమెంట్స్ క్వార్టర్ రూ.230, ఓల్డ్ మంక్ రమ్ము క్వార్టర్ రూ. 230 గా ఫైనల్ చేవారు. బీర్ల విషయానికి వస్తే.. కింగ్ ఫిషర్ Splendid స్ట్రాంగ్ బీర్ రూ. 200, కింగ్ ఫిషర్ స్ట్రోమ్ రీగల్ స్ట్రాంగ్ బీర్ రూ.220.. ఇలా మద్యం ధరలు ఉన్నాయి. రమ్ సెక్షన్ విషయానికొస్తే.. ఓల్డ్ మంక్ స్పెషల్ XXX రేర్ రమ్ 180 ఎం.ఎల్ ధర.. రూ.230గా నిర్ణయించారు. వైన్ సెగ్మెంట్స్ లో ఫ్రాతెల్లి షిరాజ్ 180 ఎం.ఎల్.. రూ. 410గా ఉంది. కేటగిరీల వారీగా బ్రాందీ, విస్కీ, వోడ్కా, బీర్లు, బ్రీజర్ల ధరలు కింద దిగున ఫేస్‌బుక్ పోస్ట్‌లో చూడండి

# నేటి నుంచి ప్రైవేటు మద్యం దుకాణాలు


**అమరావతి:** రాష్ట్రంలో ప్రైవేటు మద్యం దుకాణాలు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 3,396 దుకాణాలకు లైసెన్సుల జారీ ప్రక్రియ పూర్తి కావడంతో వాటిని దక్కించుకున్న వారు.. కొత్త ప్రాంగణాల్లో బుధవారం నుంచే వ్యాపారం మొదలు పెట్టనున్నారు. వారంతా తొలి విడత లైసెన్సు రుసుముల కింద ప్రభుత్వానికి రూ.330 కోట్లు చెల్లించారు. ప్రతి దుకాణం నుంచి వారం రోజులకు సరిపడా మద్యం నిల్వల కోసం లైసెన్సుదారులు ఏపీఎస్‌బీసీఎల్‌కు ఆర్డర్లు పెట్టారు. వాటి విలువ దాదాపు రూ.350 కోట్ల నుంచి రూ.400 కోట్ల వరకూ ఉంది. ఈ ఆర్డర్ల కోసం ఎక్సైజ్ శాఖ లైసెన్సీలకు ప్రత్యేకంగా లాగిన్ ఐడీలు ఇచ్చింది. వైకాపా హయాంలో గత ఐదేళ్లుగా కొనసాగిన ప్రభుత్వ మద్యం దుకాణాలకు మంగళవారంతో కాలం చెల్లింది. రాత్రి 10 గంటలకు వాటన్నింటినీ మూసివేసిన ఎక్సైజ్ అధికారులు, ఆయా దుకాణాల్లోని మిగిలిన స్టాకు, ఇతర వస్తువుల వివరాలన్నింటితో ఇన్వెంటరీ సిద్ధం చేశారు. బుధవారం ఆ స్టాక్‌ను డిపోలకు, వస్తువులను స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లకు తరలించనున్నారు.

**కోరుకునే బ్రాండ్లు సరఫరా...** వైకాపా హయాంలో ప్రవేశపెట్టిన ప్రభుత్వ మద్యం దుకాణాల్లో 'జే బ్రాండ్ల' మద్యం మాత్రమే విక్రయించేవారు. వినియోగదారులు కోరుకున్న రకాలేవీ దొరికేవి కాదు. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లన్నీ కనుమరుగు చేశారు. తాజాగా మద్యం వ్యాపారం ప్రైవేటు చేతుల్లోకి వెళ్లినందున వినియోగదారులు కోరుకునే బ్రాండ్లన్నీ అందుబాటులోకి తీసుకురానున్నారు. లైసెన్సుదారులు ఆర్డర్లు పెట్టిన రకాలనే సరఫరా చేసేందుకు ఏపీఎస్‌బీసీఎల్ సిద్ధమవుతోంది. ప్రధానంగా దేశవ్యాప్తంగా లభించే అన్ని బ్రాండ్లను వారం రోజుల్లో అందుబాటులో ఉంచనుంది. రూ.99కే క్వార్టర్ మద్యం విక్రయిస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో, నాలుగు నేషనల్ కంపెనీలు ఆ ధరలో అందించేందుకు సిద్ధమయ్యాయి. అవి రెండు మూడు రోజుల్లో అందుబాటులోకి రానున్నాయి.

# వాయుగుండం ఉగ్రరూపం..

### ఈ జిల్లాలకు ప్లాష్ ఫ్లడ్ ముప్పు

**వాయుగుండం ప్రభావంతో ఏపీవ్యాప్తంగా అనేకచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఈ క్రమంలో ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ ప్రజలకు కీలక సూచనలు చేశారు.**




నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన వాయుగుండం వాయువ్య దిశగా 15 కిలోమీటర్ల వేగంతో కదులుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. చెన్నైకి 320 కిలోమీటర్లు, పుదుచ్చేరికి 350 కిలోమీటర్లు, నెల్లూరుకి 400 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతమైందని చెప్పారు. ఈ ప్రభావంతో దక్షిణకోస్తా, రాయలసీమలో కొన్ని చోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని రోణంకి కూర్మనాథ్ వివరించారు. గురువారం తెల్లవారుజామున చెన్నై దగ్గర వాయుగుండం తీరం దాటే అవకాశం ఉందన్నారు. నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండం... చెన్నైకి 280 కి.మీ., పుదుచ్చేరికి 320 కి.మీ, నెల్లూరుకి 370కి.మీ దూరంలో కేంద్రీకృతం... పశ్చిమ వాయువ్య దిశగా 15కిమీ వేగంతో కదులుతున్న వాయుగుండం... దక్షిణకోస్తా, రాయలసీమలో కొన్ని చోట్ల భారీ నుండి అతిభారీ వర్షసూచన... పలుచోట్ల తీవ్రభారీ వర్షం పడే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసినట్లు రోణంకి కూర్మనాథ్ తెలిపారు. ఈ మేరకు విపత్తుల నిర్వహణ సంస్థలోని కంట్రోల్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని వెల్లడించారు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో ఆకస్మిక వరదలు (ఫ్లాష్ ఫ్లడ్) సంభవించే అవకాశం ఉందన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పెన్నా నది పరీవాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని రోణంకి కూర్మనాథ్ సూచించారు. ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, జిల్లా యంత్రాంగానికి తీవ్రతను బట్టి సూచనలు జారీ చేస్తున్నామని రోణంకి కూర్మనాథ్ వివరించారు. ఇప్పటికే సహాయక చర్యల కోసం కోటి రూపాయల చొప్పున జిల్లాలకు అత్యవసర నిధులు ఇచ్చామన్నారు. నెల్లూరు, తిరుపతి, కర్నూలు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో 5 ఎస్డీఆర్ఎఫ్, 2 ఎన్డీఆర్ఎఫ్ టీమ్స్ విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రకాశం జిల్లాలో 4 మండలాల్లో, నెల్లూరులో 6, అన్నమయ్య జిల్లాలో 3 మండలాల్లో ఎక్కువ ప్రభావం ఉంటుందన్నారు. అవసరమైన చోట 15 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. సముద్రంలో వేటకు వెళ్లిన 61,756 మంది మత్స్యకారులను వెనక్కి రప్పించామని రోణంకి కూర్మనాథ్ తెలిపారు. కాగా వర్ష ప్రభావిత జిల్లాల్లోని పరిస్థితులను ఎప్పటికప్పుడు సీఎం చంద్రబాబు తెలుసుకుని.. అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు.

# శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్..

### వచ్చే ఏడాది జనవరి నెల ఆర్జిత సేవా టికెట్స్ రిలీజ్..

**తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన 2025 జనవరి నెల కోటాను అక్టోబరు 19న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవాటికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం అక్టోబరు 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో భక్తులు నమోదు చేసుకునే అవకాశం టిటిడి కనిపించింది. టికెట్లు పొందిన భక్తులు అక్టోబరు 21 నుండి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు కూడా మంజూరవుతాయి.**



తిరుమల శ్రీవారి ఆర్జిత సేవ టికెట్లను టీటీడీ ఆన్లైన్ లో విడుదలకు తేదీలను ఖరారు చేసింది. 2025 కొత్త సంవత్సరం జనవరి నెల ఆర్జిత సేవా టికెట్ల కోటా విడుదలపై స్పష్టత ఇచ్చింది. అక్టోబరు 19న శ్రీవారి ఆర్జితసేవా ఆన్లైన్ టికెట్ల జనవరి కోటా విడుదల చేస్తున్నట్లు ప్రకటన విడుదల చేసింది. https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శనం టికెట్లు బుక్ చేసుకోవాలని టీటీడీ భక్తులను కోరుతోంది.

తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన 2025 జనవరి నెల కోటాను అక్టోబరు 19న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవాటికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం అక్టోబరు 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో భక్తులు నమోదు చేసుకునే అవకాశం టిటిడి కనిపించింది. టికెట్లు పొందిన భక్తులు అక్టోబరు 21 నుండి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు కూడా మంజూరవుతాయి.

# వార్తలు వ్రాస్తే ఏమైతది..?

**(మొదటిపేజి తరువాయి)** అధికారులు చర్యలు తీసుకోవాల్సింది. కానీ ఇక్కడ ఆయనకు ఏమి తెలియదు. అంతా పై స్థాయి అధికారులు చూసుకుంటున్నారని ఓ అధికారి బాహాటంగా మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది. కింద స్థాయి అధికారిని కాపాడుకోవడం కోసం పై స్థాయి అధికారి ఆరాటపడుతుంటే ఇందులో ఏదో మతలబు జరుగుతుందని లోతుగా విశ్లేషిస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయని తెలుస్తోంది. కంచె చెను మేసిన చందంగా ప్రభుత్వం అందించే జీతాలు సరిపోక గిరిజనేతరుడు ఇచ్చే తాయిలాలకు కక్కుర్తి పడి కార్పొరేట్ మాల్ నుండి ప్రభుత్వానికి వచ్చే టాక్స్ ను గండికొడుతూ అక్రమంగా వచ్చే సొమ్మును తమ ఖజానాలో వేసుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వెలువడుతున్నాయి.

### జాతీయ టెన్నికాయిట్ పోటీల్లో

## రజక పతకం సాధించిన రాపాక సంస్కృతి

**దేవరపల్లి అక్టోబర్ 16 సూర్య న్యూస్** రామన్నపాలెం విద్యార్థినికి జాతీయస్థాయి టెన్నికాయిట్ పోటీలలో రజిత పతకం దేవరపల్లి మండలం రామన్నపాలెం హైస్కూల్లో



పదవ తరగతి చదువుతున్న రాపాక సంస్కృతి జమ్ములో 30వ తారీఖు నుండి ఈనెల 4 వరకు జరిగినటువంటి జాతీయస్థాయి సబ్ జూనియర్ టెన్నికాయిట్ పోటీల్లో పాల్గొని రచయిత పతకం సాధించింది దీనికి ప్రధాన కారకులు ఆ పాఠశాల పిడి సరస్వతి హెచ్ఎం రవీంద్ర తో పాటు తండ్రి రాపాక వెంకటరత్నం తల్లి లక్ష్మీకాంత తనను పూర్తిగా ప్రోత్సహిస్తున్నట్లు విద్యార్థిని రాపాక సంస్కృతి తెలియజేసింది గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు అభినందించారు.

### రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన


## గజ్జరం హైస్కూల్ విద్యార్థులు



**తాళ్ళపూడి అక్టోబర్ 16 సూర్య న్యూస్ :** ఏలూరు లో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైన తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం గజ్జరం హైస్కూల్ విద్యార్థులు ఎం.మిల్కీ, జి శరణ్ తేజ ఈ కార్యక్రమములో పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. అనంతరం గజ్జరం ప్రధానోపాధ్యాలు జి. మోహన్ పీడీ , యోగ టీచర్స్ జి.విద్యాసాగర్ , జే.సందీప్ ఎంపికైన విద్యార్థులకు కృతజ్ఞతలు చెప్పి అభినందనలు తెలియచేసారు.

## నిశ్చితార్థ వేడుకలాల్లోపాల్గొన్న టిడిపి సీనియర్ నాయకులు

**కొవ్వూరు అక్టోబర్ 16 సూర్య న్యూస్ :** దిసభ్య కమిటీ సభ్యులు కంఠమనీ రామకృష్ణ అన్నయ్య కంఠమనీ శ్రీరామ్ కుమార్ వాళ్ళ అబ్బాయి కంటమనీ హర్ష నిశ్చితార్థ వేడుక



కొవ్వూరులోని యువరాజ్ ఫంక్షన్ హాల్ లో జరగగా ముఖ్యఅతిథిగా టైగర్ వెన్నెల అచ్యుతరామయ్య పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొవ్వూరు కాన్సెన్సీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర్ రావు ,మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్ని,అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ ,సూర్యదేవర రంజిత్ , తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు దాయన రామకృష్ణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరికి రేవుల గ్రామ టిడిపి అధ్యక్షులు మల్లిపూడి దుర్గాప్రసాద్ , పసలపూడి హరిబాబు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కొవ్వూరు మండలంలోని టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

### ఘనంగా అభిమానుల ఆధ్వర్యంలో

## ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**పామిడి అక్టోబర్ 16 సూర్య న్యూస్** నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జన్మదినం సందర్భంగా పట్టణంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ





నాయకులుసంబరాలు చేసుకున్న తర్వాత గల పట్టణంలోకి పామిడి ప్రజలు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివల్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం యువ నాయ కులుగుత్తి ఇన్చార్జి గుమ్మ నూరు నారాయణ ఇంచార్జ్ ఈశ్వర్అభిమానులు మాట్లాడు తూ గతంలో ఎన్నడూ లేని విధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు అందరూ ఒకే దగ్గర చేరి ఉండటం చాలా సంతోషంగా ఉందన్నారు ఎందుకంటే ఎన్నికల అయిన తర్వాత చాలామంది ప్రజలను మరిచిన వారు ఉన్నారు గుమ్మలూరు కుటుంబం మాత్రం ఎప్పుడు సంతోషంగా ఉండే ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దుత్తలూరు లో 68.4 గా వర్షపాతం నమోదు

**భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తహశీల్దార్ నాగరాజు**

**దుత్తలూరు అక్టోబర్ 16 సూర్య న్యూస్** మండల పరిధిలోని మంగళవారం రాత్రి పడినటువంటి ఎడతెరిపి లేని భారీ వర్షాల నేపథ్యంలో దుత్తలూరు మండల తహశీల్దార్



వై నాగరాజు పలు ప్రాంతాలలో బుధవారం పర్యటించడం జరిగింది. పర్యటనలో భాగం గా ముత్తరాసిపల్లి రోడ్డు దగ్గర ఉన్న వాగు ఉధృతిని పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, దుత్తలూరు గ్రామంలోని కొండమీద ఉన్న ఎస్టీ కాలనీని సందర్శించడం జరిగిందని అన్నారు. రానున్న రెండు రోజులు కూడా ఎనిమిగా వర్షాలు కురుసే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలిగినా వెంటనే స్థానిక తలారి, విఆర్వో లకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం మండలం లో ఎటువంటి ఇబ్బంది కరమైన పరిస్థితులు లేవని తెలిపారు. ఇందులో భాగంగా గత రాత్రి నుంచి ఈరోజు తొమ్మిది గంటల వరకు పడిన వర్షపాతం 68. 4 గా నమోదైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది అలాగే కాలనీ ప్రజలు ఉన్నారు.

# తడి చెత్త సేకరణపై శ్రద్ధ కనబరచాలి

### ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌ను పరిశీలించిన కమిషనర్ భావన ఐఏఎస్

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 16 సూర్య న్యూస్** 13వ వార్డు రెవెన్యూ కాలనీ లో గల ఆర్గానిక్ కంపోస్ట్ ప్లాంట్, సంజయనగర్లలో ఉన్న ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌ను కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ బుధవారం ఉదయం పరిశీలించారు. కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్గానిక్ కంపోస్ట్ ప్లాంట్‌లలో తడి చెత్తను కంపోస్టుగా మార్చే విధానాన్ని కమిషనర్ పరిశీలించారు. ఏ విధంగా ఆ ప్రకియ జరుగుతున్నదీ అడిగి తెలుసుకున్నారు. ఉత్పత్తవుతోన్న కంపోస్ట్‌ను మొక్కలకు ఎరువుగా వినియోగిస్తున్నమని అక్కడి సిబ్బంది కమిషనర్ భావనకు వివరించారు. రానున్న రోజుల్లో బయోమెథనేషన్ ప్రక్రియ ద్వారా తడిచెత్తను గ్యాస్‌గా మార్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని కమిషనర్ తెలిపారు. దీనిలో భాగంగా ప్రజారోగ్య ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది తడి చెత్త సేకరణ మెరుగు చేసి కంపోస్ట్‌గా మార్చే






శాతం పెంచడానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఇంటింటా తడి, పొడి చెత్తను వేర్వేరుగా తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట ఈఈ కామేశ్వరరావు, ఏఈ నాగేశ్వరరావు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ డి పృథ్వీ చరణ్, వార్డు శానిటేషన్ మరియు ఎన్విరాన్‌మెంట్ కార్యదర్శులు ఉన్నారు.

### పొలిచెర్ల వారి వివాహ వేడుకలలో పాల్గొన్న

## ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్

**వింజమూరు అక్టోబర్ 16 సూర్య న్యూస్** నెల్లూరు లోని దొడ్ల సుబ్బారెడ్డి నగర్ లో గల సిబివై కళ్యాణ మండపం నందు పొలిచెర్ల వెంకటేశ్వర్లు, రమ కుమారుడు చంద్రమౌళి వివాహమునకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్



పాల్గొని నూతన వధూవరులైన చంద్రమౌళి, పూజిత లను ఆశీర్వదించారు.

## పల్లె పండగ ద్వారా పల్లెలు అభివృద్ధి కి శ్రీకారం

**ముఖ్యమంత్రి చంద్రబాబుతో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి**

**చిప్పగిరిలో 60 లక్షలు, రామదుర్గంలో 20 లక్షలు సీసీ రోడ్లు భూమి పూజ**

**రాయలసీమ కోఆర్డినేటర్అక్టోబర్ 16సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వంలో పల్లె పండుగ ద్వారా పల్లెల అభివృద్ధి చెందుతాయని గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులు, ఎంపిటిసి






ఎల్లంకి రజిని, కూటమి నాయ కులు జనార్ధన స్వామి, పోతు రాజుల రాముడు,చిరంజీవి, క్లింటన్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన చిప్పగిరి, రామదుర్గం గ్రామాలలో సర్పంచ్లు దాసరి గోవింద రాజులు, రోహిణి అధ్యక్షతన ఎంపీడీవో అల్లా ప్రకాష్ ఆదేశాల మేరకుపల్లె పండగ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శులు సురేంద్రనాథ్, నాయక్, ఆధ్వ ర్యంలో, ప్రభుత్వ పల్లె పండుగ లో భాగంగా ఉపాధి హామీ నిధులతో చిప్పగిరిలో60లక్షల సిసి రోడ్లు నిర్మాణ పనులు కు భూమి పూజ , రామదుర్గం లో 20 లక్షలకు భూమి పూజ,కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో అల్లా బకాష్, తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్, ఏపీవో జుబేర్ అహ్మద్ తో కలిసి పనుల ప్రదేశంలో పూజల నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పనులు అభివృద్ధి చెందుతాయి అని చెప్పడానికి ఇది నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామదుర్గం తిమ్మయ్య, సోమశేఖర్ నాయుడు, రెవెన్యూ కార్యదర్శులు గోవిందప్ప, మల్లికార్జున,టెక్నికల్ అసిస్టెంట్ మారుతి, ఫీల్డ్ అసిస్టెంట్ రాఘవేంద్ర, పురుషోత్తం, అశోక్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగతో గ్రామాలకు మహర్దశ

**వింజమూరులో జోరు వానలో పల్లె పండుగ**

**మండలంలో 2.86 లక్షలతో సిసి రోడ్లు కు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శంకుస్థాపన**

**వింజమూరు అక్టోబర్ 16 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాలకు మహర్దశ పడుతుందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. బుధవారం వింజమూరు మండలంలోని కాటేపల్లి, రావిపాడు,



బీసీ కాలనీ, ఎస్టీ కాలనీ, నందిగుంట గ్రామాలలో సిసి రోడ్లకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా శంకు స్థాపన చేశారు. పురోహితుల మంత్రో చ్ఛరణ నడుమ శిలా ఫలకాలను ఆవిష్క రించారు. జోరు వానను సైతం లెక్క చేయక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ ఆదేశాలను పాటిస్తూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామాలలోని పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు పల్లె పండుగ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభల ద్వారా వచ్చిన పనులను గుర్తించి వాటి అభివృద్ధి కోసం శంకుస్థాపనలు గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సంజీవిని లాంటి సోమశిల జలాలను నియోజకవర్గానికి తీసుకువచ్చి, ఇంటింటి కొళాయి ద్వారా మంచినీరు అందించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తానన్నారు. తుఫాను ప్రభావంతో వర్షాలు కురుస్తున్నందున నియోజకవర్గ వ్యాప్తంగా చెరువులను పర్యవేక్షించాలని, ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో, గ్రామ నాయకుల సారథ్యంలో, పండుగ వాతావరణం లో జరిగిన ఈ కార్యక్రమంలో,మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామరెడ్డి, కంభం అనసూయమ్మ, మాజీ ఏఎంసి చైర్మన్ దంతులూరి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు గణపం సుదర్శన్ రెడ్డి, యన్నం రామచంద్రారెడ్డి, ఓంకారం వేణుగోపాలు, పెద్ద రాఘవరెడ్డి, చిన్న రాఘవరెడ్డి, జూపల్లి రాజారావు, కోడూరు నాగిరెడ్డి, చల్లా శ్రీనివాసులు యాదవ్, గురజాల వాసు నాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్లు, గాలి రామ్మోహన్ నాయుడు, రావిపాడు సర్పంచ్ మా లక్ష్మమ్మ, కాటేపల్లి సర్పంచ్ రాములమ్మ, మంచాల శ్రీనివాసులు నాయుడు, పాములపాటి మాల్యాద్రి, పంచాయతీరాజ్ శాఖ మణికుమార్, ఏఈ తిరుమల రావు ,ఏపీ డి గాయత్రీ దేవి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చిన్న మస్తానయ్య, ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, కోవి రమణారావు, పులివర్తి ప్రసాద్, దంతులూరు ప్రవీణ్, మల్లెం కొండయ్య, దంతులూరి ప్రసాద్, గోగడ శ్రీనివాసులు, సీఐ వెంకటనారాయణ, ఎస్ ఐ వీర ప్రతాప్, నీలం పెరుమాళ్ళు, వనిపెంట సుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు యాకసిరి భవాని, వాణి చిలకల వెంకట రెడ్డి, గంగపట్ల వెంకయ్య, భోజనపు ఆనంద్, కొప్పూరి వెంకటరత్నం, నంది గుంట సర్పంచ్ చిలకల ఖాజరెడ్డి, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రవి కిరణాలకు ముందే.. పల్లెలకు మద్యం


**ప్రత్యేక వాహనాల్లో సరఫరా - కోటర్ 40 ఫుల్లుకు 120 అదనం**

**షాపుల్లో డిస్కౌదిక్కే లేదు - బెల్టు షాపులదే హవా....చెప్పిందే రేటు..ఇచ్చిందే మందు - అధి"కారు"లు మామూలే..!**

**మహబూబాబాద్ అక్టోబర్ 15 సూర్య న్యూస్:-** బయ్యారం మండలంలో బెల్ట్ షాపులు జోరుగా కొనసాగుతున్నాయి. ఒక్కటి కాదు రెండు కాదు ఏకంగా 100 బెల్టు షాపులు రాత్రింపగుళ్లు అమ్మకాలను కొనసాగిస్తున్నాయి. మండల కేంద్రంలో ఓ వైపు వైన్ షాపులు సిండికేట్ తో అమ్మకాలు కొనసాగిస్తుంటే బెల్టు షాపులు అమ్మకాలతో మద్యం ప్రియుల ఒళ్లు ఇళ్లు గుల్లచేస్తున్నారు.

**బెల్టుషాపుల జోరు :-** మండల వ్యాప్తంగా దాదాపుగా 100 బెల్టుషాపుల వరకు జోరుగా మద్యం అమ్ముతూ మందుబాబుల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నాయి. అయితే ఈ బెల్టుషాపుల అమ్మకాలను అదునుగా చేసుకొని, మద్యం ప్రియులను ఆసరాగా చేసుకుని వైన్ షాపుల యజమానులు ఎమ్మార్పీ ధర కంటే 20 రూపాయలు అదనంగా పెంచి ప్రభుత్వం అమలు చేసిన ధరలను తుంగలో తొక్కి అమ్మకాలను కొనసాగిస్తున్నారు. రేట్ల పట్టికకు దిక్కేలేదు. దింతో బెల్టుషాపులుతమ ఇష్ట రీతిన ఏమార్పిపై 40 నుంచి 50 రూపాయలకు పైగానే వసూలు చేస్తు మద్యం ప్రియులనుంచి దంకుంటున్నారు. ఎప్పుడు తలుపు తడితే అప్పుడు మద్యం విక్రహిస్తూ ఇరవై నాలుగు గంటలు బెల్టుషాపులు తమ అక్రమ దందా కొనసాగిస్తూన్నాయి.

**రవి కిరణాలకు ముందే.. పల్లెలకు మద్యం:-** పొద్దు పొడవక ముందే.. కోడి కొయ్యకముందే.. పల్లెల్లో మద్యం బాటిల్ల వాహనాలు దర్శనమిస్తున్నాయి. పాలమ్మినట్లు మందు బాటిల్లు అమ్ముతున్నారు. టీ తాగే వేళలో మద్యం గొంతు తడుపుతుంది.



మద్యం మంటలు దహించి వేస్తున్నాయి. మందుబాబుల కుటుంబాల్లో ఆడపడుచుల ఆవేదన వర్ణనాతీతం. బెల్ట్ షాపులు నిర్వహణను అరికట్టాల్సిన అధికారులు అవేవీ పట్టనట్లు చోద్యం చూస్తున్నారు. యువత మత్తులో జోగి ఒళ్ళు ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. ఒకని సంపాదన సంతోషం వందల కుటుంబాల్లో తీరని ఆవేదనను మిగిలిస్తున్నాయి.

**కిరాణా షాపులు, చికెన్ సెంటర్లే అడ్డా:-** మద్యం అమ్మకాలకు ముఖ్యంగా కిరాణ షాపులు, చికెన్ సెంటర్లే అడ్డగా మారాయి. గ్రామాల్లో కొన్నిచోట్ల ఇళ్లలోనే మద్యం అమ్ముతుండగా.. మరికొన్ని చోట్ల కిరాణ షాపులు, చికెన్ సెంటర్ల చాటున మద్యం అమ్మకాలు చేపడుతున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా బహిరంగంగానే విక్రయాలు సాగుతున్నాయి. తెల్లవారుజాము నుంచే షాపుల్లో మద్యం లభిస్తుందంటే ఏ మేరకు బెల్ట్షాపులు నడుస్తున్నాయనేది అర్థం చేసుకోవచ్చు. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు మద్యం పుష్కలంగా లభిస్తున్నా వాటివైపు కన్నెత్తి చూసి పట్టించుకునే వారే లేకుండా పోయారు.

**పట్టించుకోని అధికారులు:-** అక్రమ బెల్ట్ షాపుల దందా యథేచ్ఛగా నడుస్తున్నా పట్టించుకోవాల్సిన అధికారులు పట్టనట్టు వ్యహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బెల్ట్షాపుల వల్ల మద్యం అమ్మకాలు పెరుగుతున్నాయని ఎక్సైజ్శాఖ పరోక్షంగా ప్రోత్సహిస్తుండడం, ఓ శాఖకు చెందిన అధికారులకు మామూళ్లు అందుతున్నాయనే కారణంతో బెల్ట్షాపుల విషయంలో ఈ రెండు శాఖలు మిన్నుకుండి పోతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు వైన్షాపులకు బెల్ట్షాపులే ప్రధాన ఆదాయ వనరులుగా మారడంతో వారు సైతం బెల్ట్షాపులను ప్రోత్సహిస్తున్నారని సమాచారం.

## మహానందిలో నూతన కన్జర్వేటర్ పూజలు

**మహానంది అక్టోబర్ 16 సూర్య న్యూస్** మహానంది క్షేత్రంలో బుధవారం టైగర్ ప్రాజెక్ట్ అభివృద్ధి కన్జర్వేటర్ కృష్ణమూర్తి పూజలు నిర్వహించారు. స్వామి వారికి అభిషేకం



అమ్మవారికి కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమం కంటే ముందు టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం వేద పండితులు కన్జర్వేటర్ దృశ్యాలతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో వేద పండితులు హనుమంత శర్మ, ఆలయ ఉద్యోగి ఈశ్వర్ ఫారెస్ట్ సిబ్బంది డిఆర్ఓ నాగేంద్ర, శ్రీనివాసులు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

### వేల సంవత్సరాల ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన

### భావన్నారాయణ స్వామిదేవస్థానంలో

# ఆన్ లైన్ సేవలు

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 16 సూర్య న్యూస్** వేల సంవత్సరాల ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన కాకినాడ రూరల్ లోని సర్పవరం భావన్నారాయణ దేవస్థానంలో తొలిసారిగా ఆన్ లైన్





సేవలు ప్రారంభమయ్యాయి. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ చేతుల మీదుగా బుధవారం ఆలయ కార్య నిర్వాహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ ఈ సేవలు ప్రారంభింపచేశారు. ఎమ్మెల్యే కార్యాలయంలో ఆన్ లైన్ సేవలు లాంఛనంగా ప్రారంభించారు. దేవాదాయశాఖ పరిధిలో ఉన్న ఆలయాలలో సేవలు, విరాళాలు కౌంటర్, ఆన్లైన్ ద్వారా మాత్రమే నమోదు చేసుకోవాలి. ఇప్పటి వరకు ఈ ఆలయానికి ఆన్లైన్ సౌకర్యం లేదు దీంతో ఆలయ నూతన ఈఓ చొరవతో ఆలయం లో నిర్వహించే సుదర్శన హెూమం, శుక్ల ఏకాదశి పూజ, గోపూజ, తోపాటు అన్నదాన విరాళాలు, ఆలయ అభివృద్ధి, గోకులం సంభందించి విరాళాల చెల్లింపులు ఇకనుండి భక్తులు దేశంలో ఎక్కడనుంచి అయినా నమోదు చేసుకొనే ప్రక్రియ ప్రారంభమైంది దేవాదాయశాఖ అధికారిక వెబ్ సైట్ aptemples.ap.gov.in లో శ్రీ రాజ్య లక్ష్మీ సమేత భావన్నారాయణ స్వామి ఆలయాన్ని ఎంపిక చేసుకొని కావలసిన సేవ లేక విరాళాలు చెల్లించాలని ఈఓ సూచించారు. ఆలయ చరిత్ర, విశిష్టత సమగ్ర సమాచారం వెబ్ సైట్ లో పొందుపరచామన్నారు. త్వరలో ఆలయ అర్చక బృందం తో సంప్రదింపులు జరిపి మరికొన్ని సేవలు ఆన్లైన్ లోకి అందుబాటులో కి తీసుకు వస్తామన్నారు. అలాగే స్థానిక శాసన సభ్యులు సహకారంతో స్వామి వారి నిత్యాన్నదానం పథకం త్వరలో ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. దీనికి సంభందించి విరాళాలు సేకరుస్తున్నామని అందుకు గ్రామస్తులు, భక్తులు సహకరించాలని కోరారు. నూతన ఇవ్వ మాచిరాజు లక్ష్మీనారాయణ మొట్టమొదటిసారిగా భవన్నారాయణ స్వామి ఆలయవిశిష్టత యాపత్తు ప్రపంచానికి తెలిసే విధంగా ఆన్ లైన్ లో పెట్టడం పారదర్శకంగా విరాళాలు తీసుకునే విధానాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఎమ్మెల్యే నానాజీ ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్ల శ్రీరాములు, మాజీ చైర్మన్ పుల్లా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మలకపల్లి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం



**కొవ్వూరు అక్టోబర్ 16 సూర్య న్యూస్ :** పల్లె పండుగ బీసీ పంచాయతీ వారోత్సవాలు లో భాగంగా తాళ్లపూడి మండలంలో ఉన్న మలకపల్లి గ్రామంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు సీసీ రోడ్ ( ఓసి అండ్ బిసి ఏరియా )15 లక్షలు సీసీ డ్రైన్స్ ( ఓసి అండ్ బిసి ఏరియా )15 లక్షల %చీ=జు+జ% గ్రాంట్ తో నిర్మాణ శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా ఆంధ్రా షుగర్స్ జె ఎం డి పెండ్యాల అచ్చిబాబు ద్విసభ్య కమిటీ సభ్యులు మరియు ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .


## చక్ర సాహితి అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్నసమారాధన



**దేవరపల్లి అక్టోబర్ 16 సూర్య న్యూస్** దేవరపల్లిలో పంచాయితీకార్యాలయం వద్ద చక్ర చహితి అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్న సమరాధాన కార్యక్రమం నిర్వహించారు సుమారు 3000 మంది భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారాని ఆలయ కమిటీ సభ్యులు తెలిపినారు.

## ఇచ్చిన హామీలను పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తా: కాగిత

**పెడన అక్టోబర్ 15 సూర్యా న్యూస్:** రాబోవు ఐదు సంవత్సరాలలో ప్రజలకు ఇచ్చిన హామీలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని పెడన నియోజకవర్గం శాసనసభ్యులు



కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. బంటుమిల్లి మండలంలోని నాగేశ్వరరావు పేట మల్లేశ్వరం గ్రామాల్లో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సిమెంట్ రోడ్లకు, క్రిమిటోరియ భవనానికి శంకు స్థాపన బుధవారం చేశారు. అనంతరం నాగేశ్వరావుపేట పంచాయతీలో రైతు భరోసా కేంద్రం సచివాలయాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ రాష్ట్రంలో కొప్పు కూలిన వ్యవస్థలను దాడుల పెడుతూ రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిరంతరం పనిచేస్తున్నారని అన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం రోడ్ల అభివృద్ధిపై దృష్టి పెడతానని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలుకూటమి ప్రభుత్వ ప్రజా పాలన చూస్తున్నారని, ప్రతి పల్లె నువ్వు కూడా అభివృద్ధి పథంలో నడిపించేందుకే కూటమి ప్రభుత్వం ముందు ఉంటుందని ఆయన అన్నారు. మల్లేశ్వరంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు 40 లక్షల రూపాయలతో క్రిమిటోరియ భవనాన్ని కి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జిపంచకర్ల, బంటుమిల్లి టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కోనపు రెడ్డి వీరబాబు, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయచోటి గ్రామాన్ని పంచాయతీగా గుర్తించాలి: సిపిఎం



**నందవరం అక్టోబర్ 16 సూర్య న్యూస్** నందవరం మండలం రాయచోటి గ్రామాన్ని పంచాయతీగా గుర్తించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. బుదవారం రాయచోటి గ్రామంలో సిపిఎం నాయకులు నల్లన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశనికి ముఖ్య అతిథులు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సి. గురుశేఖర్,సి. హనుమంతు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు నల్లన్న,గురు శేఖర్,హనుమంతు మాట్లాడుతూ. రాయచోటి గ్రామం అభివృద్ధికి దూరంగా ఉందని వారు తెలిపారు. మౌలిక సదుపాయాలు రోడ్లు,డ్రైనేజీలు లేక గ్రామం అధ్వానంగా ఉందని విమర్శించారు. గ్రామాన్ని పంచాయితీగా కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగలదిన్నె నుండి కర్నూలు వరకు గత ప్రభుత్వం నూతన రోడ్డును నిర్మించింది. రోడ్డు నిర్మాణాన్ని చేపట్టి కనీసం 8 నెలలు కూడా కాలేదని రోడ్డు మార్గం పూర్తిగా గుంతలుపడి ధ్వంసం అయిందన్నారు. నాసిరకం రోడ్డు మార్గాన్ని నిర్మించిన కాంట్రాక్టర్లపైనపైన ప్రభుత్వం చర్యలు చేపట్టాలని,ధ్వంసమైన రోడ్డు మార్గానికి మరమతులను చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దేవాపుత్ర,స్వామి దాసు, దస్తగిరి, శ్రీరాములు, దేవదాసు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య వెలుగు ఎఫెక్ట్

### స్పందించిన పంచాయతీ అధికారి

### విద్యార్థులు నడకదారిలో చెత్త వేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

**ఆత్రేయపురం అక్టోబర్16 సూర్య న్యూస్:** సూర్య వెలుగు జాతీయ తెలుగు తెలుగు దినపత్రిక లో వచ్చిన శీర్షిక చెత్త వేసింది ఎవరు బాధ్యత లేదా మంగళవారం వచ్చిన





సూర్య
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ 3
చెత్త వేస్తుంది ఎవరు బాధ్యత లేదా..!
డ్రయిన్ పై ఉన్న ఆక్రమలను తొలగించాలి...ర్యాలీ పంచాయతీ లో ఫిర్యాదు



కథనానికి బుధవారం పంచాయతీ అధికారులు స్పందించారు. వెంటనే పంచాయతీ కార్యదర్శి కృష్ణచార్యులు చెత్త వేసిన పరిసరాలను శుభ్రం చేయించారు. అనంతరం చెత్త వేస్తున్న హెూటల్లు, ఫాన్సీ షాపులు యజమానులను పిలిచి ప్రజలు, హైస్కూల్ విద్యార్థులు నడిచే నడక దారిలో ఎవరైనా చెత్త వేసిన, మలవిసర్జన చేసిన, అటువంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారికి అవగాహన కల్పిస్తూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, పంచాయతీ ఏర్పాటు చేసిన వాహనాలలోనే చెత్త వెయ్యాలని ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి నడుచుకోవాలని కోరారు. అలాగే భారీ వాహనాలు ,హై స్కూల్ విద్యార్థులు నడిచి వెళ్లే దారి అని రోడ్డుపై మోటార్ సైకిల్ నిలుపుదల లేకుండా వ్యాపారస్తులు చూసుకోవాలన్నారు. ఇటువంటి సమస్యలపై ఫిర్యాదులు అందుతున్నాయని అటువంటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. ప్రతి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తానని పంచాయతీ కార్యదర్శి కృష్ణమాచార్యులు సూర్య వెలుగు పత్రికకు తెలిపారు.

## మానవత సేవా సంస్థ రీజనల్ చైర్మన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**తాళ్ళపూడి/పోలవరం అక్టోబర్ 16 సూర్య న్యూస్ :** పోలవరం మండలం పట్టిసీమ గ్రామస్తులు 3రోజుల క్రితం వేర్వేరు సంఘటనలలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన




కోడి సాయి చక్రధర్ (36) తండ్రి నరసయ్య, కోడి తాతారావు (58) తండ్రి బసవయ్య ప్రస్తుతం రాజమండ్రిలో రెండు వేర్వేరు ప్రైవేటు హాస్పటల్ లో వైద్యం తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలవరం మానవత స్వచంద సంస్థ సభ్యులు గాయపడిన ఇద్దరికీ మానవత ప్రెసిడెంట్ పూనెం పోసిబాబు చెరో 5000/-రూపాయలు అందచేశారు. ఈకార్యక్రమంలో మానవత స్వచంద సేవా సంస్థ సభ్యులుఅయిన తాళ్ళపూడి మండలానికి చెందిన రీజనల్ చైర్మన్ చంద్రయ్య , కన్వీనర్ అకుల నరసింహ మూర్తి ,సెక్రటరీ తెలగంశెట్టి వెంకటేశ్వరావు ,చైర్మన్ కొమ్మిశెట్టి వెంకటేశ్వరరావు ,జాయింట్ సెక్రటరీ సిద్ధా కృష్ణమూర్తి ,కోటంరాజు రాంబాబు, గ్రామస్తులు సర్పంచ్ సబ్బరపు శ్రీ రామ చంద్ర మూర్తి ,మాజీ సర్పంచ్ సాన లక్ష్మి చంద్ర కుమారి , అకుల బుజ్జి , పాదం రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు

# ఏర్పరుచుకోవాలి

### న్యాయమూర్తి శోభారాణి

**జగ్గయ్యపేట అక్టోబర్16 సూర్యన్యూస్** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని కష్టపడి చదవాలని జగ్గయ్యపేట అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శోభారాణి అన్నారు. మంగళవారం




సాయంత్రం స్థానిక ప్రభుత్వ సమీకృత బాలికల వసతి గృహంలో న్యాయ విజ్ఞాన సదస్సు మరియు మండల న్యాయ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మరియు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ శోభ రాణి మాట్లాడుతూ విద్యార్థి నులు విద్యలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని , పిల్లలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న పట్టణంలోని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారిని సంప్రదించవలసినదిగా తెలియజేశారు. తదనంతరం హాస్టల్ పరిసరాలను, విద్యార్థినులు ఉపయోగించే బాత్రూమ్స్ ను వారికి కేటాయించిన వంటశాలను మరియు నిద్రించు గదులను అన్నిటిని పరిశీలించారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నిపాక సుందర్రావు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ టి ఎల్ నరసింహారావు, హాస్టల్ వార్డెన్ నస్రీన్ సుల్తానా, ప్యానల్ లాయర్ డి నాగేశ్వరరావు జూనియర్ న్యాయవాదులు పేరా లీగల్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య


**జగ్గయ్యపేట అక్టోబర్16 సూర్యన్యూస్** గ్రామాల అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా





బుధవారం జగ్గయ్యపేట నియోజకవర్గం,నందిగామ మండలంలో సోమవరం, రామిరెడ్డిపల్లి గ్రామాలలో స్థానిక నాయకులు మరియు అధికారులతో కలిసి సిసి రోడ్లకు, డ్రైనేజ్ లకు ఎమ్మెల్యే తాతయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం బాటలు వేస్తోందని,గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వం ధ్యేయమని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో పంచాయతీలను నిర్వీర్యం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రగతికి బాటలు వేశారని అన్నారు. నియోజకవర్గంలో గ్రామంలో రోడ్లు, త్రాగునీరు,పారిశుద్ధ్యం, వీది లైట్లు ఏర్పాటు చేసి పలు అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డేగులపాడు లో నూతన వాల్మీకి విగ్రహ ప్రతిష్ట

## ముఖ్య అతిథులుగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి పూజలు







**రాయలసీమ కోఆర్డినేటర్ అక్టోబర్ 16 సూర్య న్యూస్ :** మండలంలోని దేగులపాడు గ్రామంలో వాల్మీకి మహర్షి నూతన విగ్రహ ప్రతిష్ట బుధవారం గ్రామస్తులందరితో కలిసి అంగ రంగ వైభవంగా నిర్వహించారు. వాల్మీకి మహర్షి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ నీలకంఠ అధ్యక్షతన గ్రామస్తుల అందరితో కలిసి వాల్మీకి మహర్షి విగ్రహాన్ని వేద పండితులు బేల్దోన రామనాథ శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ముఖ్య అతిథులుగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, ఎంపీపీ జూటూరు హేమలత మారయ్య, తదితర వాల్మీకి నాయకులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరుపాక్షి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రచించిన రామాయణం తదితర అంశాలను గుర్తు చేశారు. వాల్మీకి మహర్షి అడుగుజాడల్లో వాల్మీకులు నడిచి ఉన్నత రాజకీయ రంగ ప్రవేశం చేయాలని కోరారు. ఈరోజు ఆలూరు నియోజక వర్గం నుండి వాల్మీకి అభ్యర్థిగా తాను ఎమ్మెల్యేగా బరిలో నిలబడి గెలుపొందినందుకు వాల్మీకులందరూ తనకు కలసికట్టుగా ఓటు వేసి వాల్మీకి అభ్యర్థిని గెలిపించినందుకు గర్వకారణంగా ఉందనితెలిపారు. మునుముందుకు వాల్మీకులంతా ఐకమత్యంతో అనేక పదవులను అవలంబించాలని ఆకాంక్షించారు. మారుమూల దేగులపాడు గ్రామంలో గ్రామస్తులు చైతన్య వంతులై వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారంటే సంతోషంగా ఉందన్నారు. తన సొంత మండలంలో వాల్మీకి మహర్షి విగ్రహాలు అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామంలో పార్టీలకు అతీతంగా వాల్మీకి మహర్షి విగ్రహాన్ని అందరు కలిసి ఐకమత్యంతో ప్రతిష్టించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం వాల్మీకి మహర్షి కి ఎమ్మెల్యే విరుపాక్షి ప్రత్యేక పూజలను నిర్వహించి వేద పండితుల ద్వారా ప్రత్యేక ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి మండల కన్వీనర్ జూటూరు మారయ్య, మాజీ సర్పంచ్,మాజీ సొసైటీ చైర్మన్ మల్లికార్జున, మాజీ సర్పంచ్ చిన్న,లింగన్న, ఓలైయా, నాగిరెడ్డి, చాకిబండసర్పంచ్ ఓబులపతి, జూటూరు ధనుంజయ, జూటూరు నారాయణ స్వామి, శివ , దయ్యాల అలంకార్, జూటూరు నరేంద్ర , ఎరూరు సర్పంచ్ భర్త సేనాపతి, వాల్మీకి మహర్షి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, అభిమానులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### మండలం లో నేడు వాల్మీకి జయంతి వేడుకలను

# జయప్రదం చేయండి



**దుత్తలూరు అక్టోబర్ 16 సూర్య న్యూస్** మండలం లో బిసి కాలనీలో నేడు జరగనున్న వాల్మీకి జయంతి వేడుకలును, నియోజక వర్గ సాధికారిక కన్వీనర్ చల్లా ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమా నికి మండలంలోని వాల్మీకి సోదరులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

### మైపాడు సముద్ర తీరంలో పర్యటించి స్థానిక మత్స్యకారులతో మాట్లాడిన

# కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్

**ఇందుకూరుపేట అక్టోబర్ 16 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గ ఇందుకూరుపేట మండలంలోమైపాడు బీచ్ సమీపంలో పర్యటించిన కలెక్టర్ ఓ. ఆనంద్,






ఎస్పీ కృష్ణ కాంత్ సముద్రంలో ఎవరూ వేటకు వెళ్లరాదని, మరో 48 గంటలపాటు అప్రమత్తంగా ఉండాలని స్థానికులకు సూచించిన కలెక్టర్, ఎస్పీ కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం... జలదంకి, కావలిలో అత్యధి కంగా వర్షపాతం నమోద యింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రా లకు తరలించి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం జిల్లాలో సుమారు 500 మందికి పైగా ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాం.ఎస్పీ కృష్ణ కాంత్ మాట్లాడుతూ పెన్నా నది పరివాహక ప్రాంతంలో కట్టలు బలహీనంగా ఉన్నచోట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశాం రెవెన్యూ సిబ్బంది సహకారంతో పోలీసు అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితిని పరిశీలిస్తున్నారు.

### ఇల్లు కూలిపోయిన కుటుంబానికి పదివేలు

# ఆర్థిక సహాయం..ఎమ్మెల్యే మద్దిపాటి

**గోపాలపురం అక్టోబర్ 16 సూర్య న్యూస్:** ఇటీవల కురిసిన వర్షాలకు ఇల్లు పడిపోవడంతో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మానవతా దృక్పథంతో పది వేల



రూపాయలు ఆర్థిక సహాయం అందించడం తో కుటుంబ సభ్యులు అభినందనలు తెలియ జేశారు. మండల కేంద్రమైన గోపాలపురం లో ఏసన్న మినిస్ట్రీస్ సంఘ సభ్యులు కానుబోయిన పోసి బాబు గృహము వర్షాలకు పడిపో యిన కారణాన్ని బట్టి గోపాలపురం నియోజకవర్గ శాసన సభ్యులు మద్దిపాటి వెంకటరాజు నల్లజర్ల కాంప్ కార్యాలయంలో ఆ కుటుంబ సభ్యులకు తక్షణ సహాయం 10,000 నగదు అందించారు. అంతే కాకుండా కొద్ది రోజుల్లో గృహ నిర్మాణం కోసం నాలుగు లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. దైవదాసులు రెవ. తాడేపల్లి ఏసు రాజు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించిన

# అగ్రికల్చర్ ఆఫీసర్ స్వాతి

**గుంతకల్లు అక్టోబర్ 16 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని దోనిముక్కల మరియు నెలగొండ గ్రామల నందు పొలం పిలుస్తుంది కార్యక్రమము నిర్వహించడం జరిగినది.




ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి స్వాతి మాట్లాడుతూ... ప్రకృతి వ్యవసాయం,నూతన వ్యవసాయ పద్ధతులు , వివిధ పంటలలో ఎరువుల యాజమాన్య పద్ధతులు , పంట సాగులో తీసుకోవాల్సిన మెలుకువలు, రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక ఉత్పత్తి ,ఎక్కువ నికర ఆదాయం వచ్చేలా వ్యవసాయం చేసుకోవాలని రైతులకు మెలకువల గురించి సూచించారు. అలాగే పంట వేసిన రైతులు వర్షం ఎక్కువ వచ్చినట్లయితే నీరు పోయేలాగ దారులు ఏర్పాటు చేసుకుని పంటను కాపాడుకోవాలని రైతులకు మండల వ్యవసాయ అధికారి తెలియచేశారు.ఈ కార్యక్రమములో వ్యవసాయ శాఖ సిబ్బంది తిరుపాలు, బోలి కొండ, గ్రామ నాయకులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

### నెరణికి గ్రామానికి చేరిన దేవరగట్టు

# ఉత్సవ విగ్రహాలు

**హొళగుంద అక్టోబర్ 16 సూర్య న్యూస్:** రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు దసరా బన్ని ఉత్సవాలు ఉత్సవ విగ్రహాలు నెరణికి గ్రామానికి చేరటంతో ఉత్సవాలు



ముగిసాయి. ఉత్సవ విగ్రహాలను సింహాసనం కట్ట వద్ద నుండి నెరనికి గురవయ్యలు ప్రత్యేక పూజలు జరిపి, ఉత్సవ విగ్రహాలను కాలినడక పాటున దేవరగట్టు నుండి నెరణికి గ్రామానికి చేర్చారు. దీంతో దసరా బన్నీ ఉత్సవాల ఆఖరి ఘట్టం ముగిసిందని ఆలయ నిర్వహకులు, అటు పోలీసులు తెలిపారు. ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుతుందా పోలీసులు గట్టి బద్రత్రా చర్యలు చేపట్టినందుకు ఆలయ కమిటీ సభ్యులు మరియు నెరణికి,తాండా, కొత్తపేట గ్రామస్థులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# కష్టాల్లో పుట్టి పెరిగి..అనుభవం నేర్పిన గుణపాఠం

### ఆపదలో ఉన్న వారికి 'ఆపన్న హస్తం'అందిస్తున్న జయన్న

### ఉడుతా భక్తిగా తన సేవా కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందుతున్న వైనం

**గుంతకల్లు అక్టోబర్ 16 సూర్య న్యూస్ :** నిరుపేదరికంలో పుట్టి చిన్నప్పటినుండి కష్టాల కడలిని ఈది..అనుభవం నేర్పిన గుణపాఠంతో స్వశక్తితో పైకి రావడమే కాకుండా తన స్వార్థం








చూసుకోకుండా పదిమందికి ఉపయోగపడేలా తనకు చేతనయినంతలో ఆపదలో ఉన్న వారికి నేనున్నానంటూ ఆపన్న హస్తం అందిస్తున్నారు టి. జయన్న. ప్రస్తుతం ఆయన



చేస్తున్న సేవా కార్యక్రమాలతో పలువురి మన్ననలు పొందుతున్నారు టీ.జయన్న..వివరాల్లోకి వెళితే..! అనంతపురం జిల్లా కుందుర్పి మండలం యర్రగుంట గ్రామానికి చెందిన నిరుపేద దంపతులు హనుమంతప్ప, ఓబక్క లకు నాలుగో సంతానంగా యర్రగుంట గ్రామంలో జన్మించారు టీ జయన్న ఈయన ప్రాథమిక విద్యాభ్యాసం సొంత ఊళ్లోని ప్రభుత్వప్రాథమిక పాఠశాలలో సాగింది. హై స్కూల్ నుంచి ఇంటర్మీడియట్ వరకు కాళసముద్రంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సాగింది.అక్కడ జయన్న కు గురువులు చెప్పే పాఠాలు విన్న తర్వాత జీవితంలో ఎదురైన గుణ పాఠాలు, అనుభవాలు తనకు కర్తవ్య బోధ చేశాయి.సమాజానికి ఏదో ఒకటి చేయాలన్న ఆలోచన బయలుదేరింది. అనంతపురం గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ జాయిన్ అయిన తరువాత కష్టాలు ఎలా ఉంటాయో తెలిసివచ్చింది.ఎందుకంటే డిగ్రీ కళాశాలలో హాస్టల్ ఫీజు రూ.3 వేలు కట్టడానికి కూడా ఆర్థిక స్తోమత లేక సతమతమవుతున్న తరుణంలో వ్యవసాయం చేస్తూనే కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటున్న ఆయన అన్న వన్నూరు స్వామి జయన్న ను ప్రోత్సహిస్తూ తన ఫీజు కోసం బంగారు ఉంగరాన్ని తాకట్టు పెట్టి హాస్టల్ ఫీజు కట్టారు.అప్పటి నుంచి తాను కూడా ఏదో ఒకటి సాధించాలనే లక్ష్యంతో కష్టపడి చదివి డిగ్రీ పూర్తయ్యాక పై చదువులు తరువాత చూద్దాంలే..!అని ఏదో ఒక చిన్న ఉద్యోగం చూసుకొని తరువాత ఉన్నత చదువులు చదువుకోవాలని..తన కుటుంబానికి ఆసరాగా ఉండాలని ఆలోచన చేస్తూ తన సొంత గ్రామంలో ఆర్డిటి సంస్థలో అప్పట్లో పని చేస్తున్న మల్లిఖార్జున వద్ద సలహాలు, సూచనలు తీసుకున్నారు.అతను రాజంపేటలో వాళ్ల సోదరుడి దగ్గరకు వెళ్ళమని సలహా ఇచ్చారు.



ఆయనే మీకు ఏదో ఒక విధంగా ఉపాధి అవకాశాలు చూపిస్తా రు అని భరోసా ఇచ్చారు. దీంతో ఆయన మాట మేరకు రాజంపేటకు వెళ్లిన తర్వాత అతను అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ లో ఏదో తాత్కాలికంగా ఫీల్డ్ వర్క్ లో ఉద్యోగం చూపించారు.కానీ దాంతో సంతృప్తి చెందక సమాజానికి ఏదో సేవ చేయాలన్న తలంపుతో అపుడు న్యూస్ పేపర్ లో యాడ్ చూసి అప్లై చేయడంతో వై ఎస్ ఈ యస్ కంప్యూటర్ శిక్షణ సంస్థ వారు రాయలసీమ జోనల్ డైరెక్టర్ యన్. కృష్ణా రెడ్డి అవకాశం కల్పించారు.అప్పటి నుంచి గుంతకల్లు పట్టణంలో వైఎస్ ఈ యస్ కంప్యూటర్ శిక్షణ సంస్థ ద్వారా ఇప్పటి వరకు దాదాపు 17 సంవత్సరాలు గా ఎంతో మంది పేద, మధ్యతరగతి విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ను అందిస్తూ వారిని స్వయం ఉపాధి వైపు అడుగులు వేయించడం జరుగుతోంది.

**నిరుద్యోగులకు నైపుణ్య పెంపుదల, స్వయం ఉపాధికి అధిక ప్రాధాన్యత:** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతకు స్వయం ఉపాధి కోర్సులు, శిక్షణ ఇవ్వడం.వారు స్వశక్తితో ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపిన నిగర్వి టీ. జయన్న.. విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడే విధంగా చేస్తున్న కృషిలో భాగంగా తన వంతుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్నారు ఆయన. ఆత్మవిశ్వాసం ఒకటే తోడుంటే సరిపోదు.. ఆర్థిక సాధికారత ఎంతో అవసరం .ఆ విషయాన్ని మాటల్లో చెప్పడం కంటే చేతల్లోనూ, ఆచరణలోనూ ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు చదువుకోవడానికి ఆర్థిక సహాయం చేస్తూ వారిని పై చదువులు చదువుకోవాలని ప్రోత్సహిస్తున్నారు.అదేవిధంగా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ ఉన్న పేద కుటుంబాలకు తన వంతుగా ఆర్థిక సహాయం అందిస్తూ అనారోగ్య అనారోగ్య పీడిత కుటుంబాలకు మనో ధైర్యాన్ని ఇస్తున్న నిస్వార్థ సేవకుడు. ఈ జయన్నకు లక్షల్లో జీతాలు వచ్చే గవర్నమెంట్ ఉద్యోగం లేదు, ఎటువంటి ట్రస్ట్ లు లేవు.. పెద్ద పెద్ద కంపెనీల తోడ్పాటు అంతకన్నా లేదు.తాను సంపాదించిన దాంట్లోనే కొంత వరకు ఇలా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శం గా నిలుస్తున్నారు.అదే విధంగా తాను చదువుకున్న అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా మోటివేషన్ తరగతులు నిర్వహిస్తూనే ఆ గురుకుల పాఠశాల కు ఏదైనా తన వంతు సహాయంగా డొనేట్ చేస్తూ తాను చదివిన అంబేద్కర్ గురుకుల పాఠశాలలో తనకు చదువు చెప్పిన గురువులను ఎప్పటికీ మర్చిపోలేను అని నిరూపిస్తూ ముందుకు వెళు తున్నారు.పేదరికంతో పోరాడి ఈరోజు సమాజం లో ఉన్నత స్థాయికి ఎదిగారు.ఈ నిస్వార్థ సేవలను గుర్తించి హైదరాబాద్ లో నీ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో లో 'సర్వేజనా సుఖినోభవంతు' సామాజిక సాంస్కృతిక సేవా సంస్థ వారు సేవా రత్న పురస్కారంతో సన్మానించి అవార్డు అందచేశారు.

**ఈ తన సేవా కార్యక్రమాల్లో తన సతీమణి....** దుర్గ కూడా తన వెన్నంటే ఉంటూ..తానుచేసే ప్రతీ సేవా కార్యక్రమాలకు తన ప్రోత్సాహాన్ని అందిస్తూ తనను ముందుకు నడిపిస్తున్నారు అన్నారు జయన్న తాను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాల్లో తనను ప్రోత్సహిస్తున్న మిత్రులు శంకర్, పురుషోత్తం, గణేష్, బద్రి, కిషోర్,సురేష్, రాజు, శివలింగప్ప, శివ, మారెప్ప, రామలింగ, పాత్రికేయులు తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు జయన్న.

### నూతన ప్రక్రియలతో ప్రత్తిలో

# అధిక దిగుబడులు


**జగ్గయ్యపేట అక్టోబర్16 సూర్యన్యూస్** ప్రత్తి పంటలు అధిక దిగుబడులు సాధించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జాతీయ ప్రత్తి పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ భాగ్యలక్ష్మి



అవగాహన కల్పించారు.జగ్గయ్యపేట మండలంలో డాక్టర్ కే ఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) గరికపాడు శాస్త్రవేత్తలతో కలిసి బుధవారం ప్రత్తి పొలాలను పరిశీలించారు. అనంతరం ఆమె పత్తిలో చేపట్టిన అధిక సాంద్రతతో విత్తే పద్ధతి తెలియజేసారు.మేపిక్వాట్ క్లోరైడ్ ఉపయోగించి అధిక దిగబడులు సాధించాలన్నారు. నాణ్యమైన ఉత్పత్తిని సాధించేందుకు చేపట్టే ప్రక్రియ ద్వారా రైతులకు మేలు చేకూరుతుందన్నారు. ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ ప్రాంత రైతులందరికీ అవగాహన కల్పించి పొలాల్లో ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.గులాబీ రంగు పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ రాజశేఖర్ ,జి శోభిత రాణి పాల్గొన్నారు.

# వైసీపీ నుండి జనసేనలోకి భారీగా చేరికలు

**జగ్గయ్యపేట ఆక్టోబర్16 సూర్యన్యూస్** జగ్గయ్యపేట నియోజకవర్గంలోని పెనుగంచిప్రోలు మండలంనుండి ఐదుగురు ఎంపీటీసీ సభ్యులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి



జనసేన నాయకులు సామినేని ఉదయభాను సమక్షంలో బుధవారం జనసేన పార్టీలో చేరారు. పెను గంచి ప్రోలు మండల ప్రజా పరిషత్ వైస్ యంపిపి, కొణకంచి ఎంపీటీసీ సభ్యులు కనగాల శ్రీనివాసరావు, పెను గంచిప్రోలు - 2 ఎంపీటీసీ సభ్యులు చాట్ల సుశీల,నవాబుపేట ఎంపీటీసీ సభ్యులు మాతంగి శాంత కుమారి,లింగగూడెం ఎంపీటీసీ సభ్యులు బరిగెలవెంకట్రామయ్య,అనిగండ్లపాడు - 2 ఎంపీటీసీ సభ్యులు దోసపాటి స్వర్ణలత జనసేన పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఉదయభాను వారికి జనసేన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి ప్రతి గ్రామములో జనసేన పార్టీని బలోపేతం చేయాలని కోరారు.

### ప్రపంప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా

# నిరాశ్రయులకు భోజనవసతి

**కర్నూలు అక్టోబర్ 16సూర్య న్యూస్** ప్రపంచ ఆహార దినోత్సవం పురస్కరించుకొని కర్నూల్ నగరంలోని మహిళా నిరాశ్రయుల వసతి గృ హంలో మహిళలకు వృదు ధ్లకు రాయలసీమ మహిళా సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు వసతి గృహ నిర్వాహకురాలు రాయలసీమ శకుంతల ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా... నిరాశ్రయుల వసతి గృహంలోని వారికీ వంట చేసి







భోజన వసతి కల్పించారు. అనంతరం రాయలసీమ శకుంతల మాట్లాడుతూ.. ప్రపంచ ఆకలి సూచీ లో 116 దేశాలకు గాను భారత్ స్థానం 101 చేరింది అన్నారు. ఆకలితో మరణించే వారి సంఖ్య సగటున 10 వేల నుంచి 25 వేలకు ఉంటుంది. ఆకలితో బాధపడే వారిలో అధిక శాతం మహిళలే ఉన్నారు. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 47 ప్రకారం పౌరులందరికీ పోషకాహార భద్రత కల్పించడం ప్రభుత్వాల విధి తక్కువ వ్యవసాయ క్షేత్రంలో ఎక్కువ ఉత్పత్తులు సాధించేందుకు వ్యవసాయరంగ నిపుణులు శాస్త్రవేత్తలు కృషి చేయవలసిన అవసరం ఎంతో ఉంది. ప్రభుత్వాలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు పౌష్టికాహార లోపం నివారణకు కృషి చేయాలన్నారు. రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. దేశానికి రైతు వెన్నెముక అని కొనియాడారు. ఇక్కడి నిరాశ్రయులకు అవసరమైన వంటకు కావలసినా సరుకులు, బట్టలు సహాయం చేయదాలచిన వారు 7386909207 సంప్రదించవచ్చుఅని వారు తెలిపారు.

### హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియ ఏపీ స్టేట్ జాయింట్ సెక్రెటరీగా

# తిరుమలరెడ్డి నియామకం



**గుంతకల్లు అక్టోబర్ 16 సూర్య న్యూస్ :** హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా నేషనల్ చైర్మన్ చిన్నపాటి శ్రీకాంత్ ఆదేశాల మేరకు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియ ఏపీ స్టేట్ జాయింట్ సెక్రెటరీగా భోగాల తిరుమలరెడ్డి నీ నియమించడం జరిగింది. హెచ్ ఆర్ సి ఐ హక్కుల కు విధేయతగా బాధ్యతలు నిర్వహిస్తానని బి తిరుమలరెడ్డి తెలిపారు. ఆయన నియామకం పట్ల అభినందనలు తెలుపుతున్న హెచ్ ఆర్ సి ఐ అనంతపురం జిల్లా మీడియా సెక్రెటరీ మన లక్ష్మీప్రసాద్ అభినందనలు తెలియజేశారు.

## పేదింటి అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం

**ప్యాపిలి అక్టోబర్ 16 సూర్య న్యూస్ :** ప్యాపిలి ఏకలవ్య సేవా సమితి ఆధ్వర్యంలో డోన్ పట్టణనికి చెందిన మోటా రాముడు కుమర్తె కళ్యాణార్థం ప్యాపిలి ఏకలవ్య సేవా సమితి వారు 8 వేల రూపాయల ఆర్థిక సహాయం మరియు చీర పసుపు, కుంకుమలు అందచేశారు. మోట రాముడు కుటుంబసభ్యులు ఏకలవ్య సేవా సమితి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సిహెచ్ మనోరమ, ఎం శేషాద్రి, సి శ్రీనివాసులు, ఈ శేఖర్, సి మహేంద్ర, సిహెచ్ బాలకృష్ణ పాల్గొన్నారు.




## గ్రామ పరిపాలనపై అవగాహన సదస్సు

### పంచాయతీ నిధులు అభివృద్ధి పనులకే..చిన్న గొట్టిగల్లు ఎంపీడీవో గిడ్డయ్య

**చిన్న గొట్టిగల్లు అక్టోబర్ 16 సూర్య న్యూస్** గ్రామపంచాయతీ నిధులు అభివృద్ధి పనులకే కేటాయిస్తామని చిన్నగొట్టిగలు ఎంపీడీవో గిడ్డయ్య ఈఓపిఆర్డి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండలంలో ఉండు 13 గ్రామపంచాయతీ సర్పం చులకు మరియు గ్రామ వార్డులకు కార్యదర్శులకు మండల ప్రజా పరిషత్ భవనము లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాలలో సర్పంచ్ అధ్యక్షతన పనులు స్వీకారం చుట్టాలని తెలిపారు. అంతేకాకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలన్నారు. అంతేకాకుండా సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయితీ నిధులు మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అమలు విధివిధానాలపై మరియు త్రాగినీటి సరఫరా పారిశుధ్యం తదితర అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ సూపర్డెంట్ సతీష్ కుమార్ ఆర్ వి రమణారెడ్డి పంచాయతీ సర్పంచులు మరియు గ్రామ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శులు స్వచ్ఛభారత్ గిరి తదితరులు పాల్గొన్నారు.



### కొత్తపేటలో పల్లె పండుగ కార్యక్రమం పాల్గొన్న

# ఎమ్మెల్యే సత్యానందరావు

**కొత్తపేట అక్టోబర్ 17 సూర్య న్యూస్** మండలంలో జరిగిన తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు.మండలలోని వానపల్లి గ్రామం 4వ వార్డులో 20 లక్షలతో, సత్యానందపురం 5 లక్షల రూపాయలతో,కంచుస్తంభం వీధిలో 15 లక్షలతో,పల్లాలంభికా నగర్ లో 15 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు,డ్రైన్ లకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. బిళ్ళకుర్రు గ్రామం యెలిశెట్టివారిపాలెంలో 30 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేసారు.మోడేకుర్రు గ్రామంలో వీరభద్రకాలనీలో 25 లక్షల రూపాయలతో,కడలివారిపాలెంలో 15 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు శంకుస్థాపన ,అవిడి గ్రామంలో కట్లమ్మ కాలనీలో 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.గంటి గ్రామం పల్లిపాలెంలో 24 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.పలివెల గ్రామం పూజారిపాలెంలో 24 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన అలాగే కొత్తపేట గ్రామంలో 55 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో సత్యానందరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో కంఠంశెట్టి శ్రీనివాస్,పాలూరి సత్యానందం, బూసి జయలక్ష్మి భాస్కరరావు, పల్లి భీమరావు,సదే లక్ష్మి శ్రీనివాస్,ధరణాల రామకృష్ణ, ముత్యాల బాబ్జి,రెడ్డి రామకృష్ణ, రెడ్డి తాతాజీ, గుబ్బల మూర్తి,ఎమ్.పి.టి లు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ని సన్మానించిన ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది

**రాయలసీమకోఆర్డినేటర్అక్టోబర్16 సూర్య న్యూస్** మండల కేంద్రమైన చిప్పగిరి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అల్లా ప్రకాష్ ఆధ్వర్యంలో బుధవారం ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షిని, మండల కన్వీనర్ దేగులపాడు మారయ్యను, శాలువా పూలదండ లతో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించి సన్మానించారు. ఇటీవల బదిలీల్లో భాగంగా నూతనంగా చిప్పగిరికి వచ్చిన ఎంపీడీవో అల్లా బకాష్, సూపర్డెంట్ శ్రీనివాసులు, యుఓ పి ఆర్ డి బాలన్న,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, శ్రీరాము లు, పంచాయతీ కార్యదర్శి సురేంద్రనాథ్ తదితరులు శాలువా కప్పి సన్మానించారు. సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ, అధికారులు అందుబాటులో ఉండి అంకితభావంతో విధులు నిర్వహించి, ప్రజలకు సేవలు చేసి మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి ఉపసర్పంచ్ పెద్ద పెద్దయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు మల్లికార్జున, లోకనాథ్,నాని, పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.





### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పక్కన ఏర్పాటు చేసిన మద్యం షాప్ భారత్ వైన్స్ ను

# వెంటనే తొలగించాలి: విద్యార్థి యువజన ప్రజా సంఘాలు

**ప్రొద్దుటూరు అక్టోబర్ 16 సూర్య న్యూస్** స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలోని పాత బస్టాండు దగ్గర అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన భారత్ వైన్స్ మద్యం షాపును వెంటనే తొలగించాలని భారత రాజ్యాంగ నిర్మాత గౌరవాన్ని కాపాడాలని దళితులుగా విద్యార్థి యువజన ప్రజా సంఘ నాయకులుగా కూటమి ప్రభుత్వాన్ని కొరత ఉన్నాము ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు ముల్లపాకు ప్రతాపరెడ్డి ,పుల్లయ్య ,ఓబులేష్ కత్తి ,దాసు లు మాట్లాడుతూఎంతో ప్రతిష్టాత్మకంగా పాత బస్టాండ్ ఆవరణం నందు పాత బస్టాండ్ ఎదురుగా గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన మన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వెనకాల వైపు పక్కన మందుబాబుల కోసం మందు తాగే ఆకతాయిల కోసం ఏర్పాటు చేసిన భారత్ వైన్స్ ను రద్దు చేయాలని ఇక్కడ ఎక్కువగా జనసంచారం ఉంటుంది ఉదయం పూట మధ్యాహ్నం వేళలో సాయంత్రం వేళలో రాత్రిపూట పల్లె ప్రాంతాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు మహిళలు బిక్షాటన చేసే మహిళలు ఎక్కువగా ఉండటం జరుగుతుంది ఇక్కడ బ్రాందీ షాపు ఏర్పాటు చేయడం వలన మందు తాగిన ఆకతాయిలు అమ్మాయిల పట్ల మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం జరుగుతూ ఉంటుంది దీన్నే మేము ప్రజా సంఘాలుగా వ్యతిరేకిస్తున్నాం భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహాన్ని



ఆవిష్కరించినందుకు ఇక్కడ గతంలో ఉండే ప్రభుత్వ వైన్ షాప్ మద్యం షాపును ఎత్తివేయడం జరిగింది ఇప్పుడు మరల తిరిగి ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఇక్కడ బ్రాందీ షాపు ఏర్పాటు చేయడం చాలా దౌర్భాగ్యమైన చర్య తక్షణమే ఎక్సైజ్ శాఖ అధికారులు ఈ షాపును రద్దు చేయాలని ఆ లైసెన్సును కూడా రద్దు చేయాలని విద్యార్థి యువజన ప్రజాసంఘాలుగా కోరారు.ఈ విషయంపై ఎక్సైజ్ శాఖ ప్రొద్దుటూరు సిఐ గాకి ఎస్ఐ, దృష్టికి తీసుకెళ్లడం జరిగింది తక్షణమే వారు స్పందించి ఈ షాపును తొలగిస్తామని విచారణ చేస్తామని చెప్పడం జరిగింది ఎక్సైజ్ శాఖ ఆఫీసులో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సెంట్రీ సాలమ్మ కి వినతిపత్రం ఇచ్చారు. ఆంజనేయ స్వామి గుడి రిజిస్టర్ ఆఫీసు ఉన్నాయి ఇక్కడ కూడా జనసంచారము ఎక్కువగా ఉంటుంది కాబట్టి తక్షణమే ఈ షాపు లైసెన్సును రద్దు చేయాలని లేదా ఈ షాపును మరొక చోటికి మార్చుకోవాలని సంఘాలుగా మేము ఈ ప్రభుత్వాన్ని అధికారులను కొరత ఉన్నాము అలాగే భగత్ సింగ్ కాలనీలోని గోసుల బార్ అండ్ రెస్టారెంట్ ను కూడా తొలగించాలని గతంలో కూడా అక్కడ మా ఉద్యమాల ద్వారా గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన బ్రాందీ షాపును తొలగించడం జరిగింది దీన్ని కూడా తొలగించాలని ఈ విషయంపై బుధవారం జిల్లా కలెక్టర్ దృష్టికి జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తక్షణమే ఈ షాపులను తొలగించి విద్యార్థిని మహిళల భవిష్యత్తును కాపాడాలని విద్యార్థి ప్రజాసంఘాలుగా అధికారులను కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

## పల్లె పండుగతో గ్రామాలకు పూర్వ వైభవం

**నందిగామ అక్టోబర్ 16 సూర్య న్యూస్** పల్లెలకు పూర్వవైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నందిగామ శాసనసభ్యులు శ్రీమతి తంగిరాల సౌమ్య తెలిపారు.బుధవారం మండలం లోని కమ్మవారిపాలెం, రాఘ వాపురం, పల్లగిరి గ్రామాల్లో సీసీ రోడ్డు పనులకు జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి అధికారులు మరియు కూటమి నేతలతో కలసి భూమి పూజ చేశారు.తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం చేపట్టిన వందరోజుల్లోనే పెద్ద ఎత్తున గ్రామాలకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. ఒక పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చిందన్నారు. మండలంలో 5 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ప్రకటించారు. సుమారు రూ.60లక్షలతో కమ్మవారిపాలెం, రాఘువాపురం, పల్లగిరి గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో తాగు నీరు, విద్యుత, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. శంకుస్థాపన చేసిన పనులన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. రాబో యే రోజుల్లో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు క ల్పించి అభివృద్ధి చేస్తామన్నారు.



## భార్యను చంపిన భర్త అరెస్ట్




**గోనెగండ్ల అక్టోబర్ 16 సూర్య న్యూస్** మద్యానికి డబ్బులు ఇవ్వలేదని భార్యను భర్త హత్య చేసిన ఘటన గోనెగండ్ల మండల పరిధిలోని కులుమల గ్రామంలో జరిగింది. దసరా పండుగ సందర్భంగా క్రీ రోజు మద్యానికి డబ్బులు ఇవ్వలేదని కులమాలకు చెందిన పకీరప్ప భార్య కృష్ణవేణి 13న భర్త రాయితో కొట్టి హత్య చేశారు. మృతురాలు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన గోనెగండ్ల సీఐ ఏ గంగాధర్ , పోలీస్ సిబ్బంది గోనెగండ్ల మండలం చిన్న మరి వీడు గ్రామం దగ్గర నల్ల పోచమ్మ గుడి దగ్గర ఉన్న పకీరపును అరెస్టు చేసినట్లు సీఐ గంగాధర్ తెలిపారు.

## బయ్యారం గ్రామపంచాయతీ

### సిబ్బందికి నిత్యావసర సరుకుల పంపిణీ

### మాజీ ఉపసర్పంచ్ దంపతులు



**మహబూబాబాద్ అక్టోబర్ 15 సూర్య న్యూస్:** ఎన్జీవోస్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో బయ్యారం గ్రామపంచాయతీ కార్మికులకు నిత్యావసర వస్తువులను బయ్యారం మాజీ ఉప సర్పంచ్ కవిత సంపత్ యాదవ్ దంపతులు మంగళవారం పంపిణీ చేశారు. రామచంద్రపురం మాజీ ఎంపీటీసీ మంగీలాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లతీఫ్ చంద్రకళ, కుమార్, వీరన్న, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

### పురుగుమందుల షాపులపై

# ఆకస్మిక దాడులు

**మహబూబాబాద్ అక్టోబర్ 15 సూర్యన్యూస్:** మండలంలోని కొత్తపేట గ్రామంలో మహబూబాబాద్ డివిజనల్ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏ.డి.ఏ) శ్రీనివాసరావు పురుగుమందుల షాపుల్లో అకస్మి కంగా తనిఖీలు చేపట్టడం జరిగినది ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ,శ్రీదివ్య ఫెర్టిలైజర్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ ,కర్షక క్రాంతి ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్ ,సాయిబాబా ట్రేడర్స్ షాపులలో స్టాక్ బుక్ లను పరిశీలించారు. తనిఖీలో భాగంగా పురుగు మందులు సంబంధించిన ఈ బిల్ బుక్స్ ప్రిన్సిపల్ సర్టిఫికేట్స్ స్టాగ్ రిజిస్టర్ అదేవిధంగా ఎరువులకు సంబంధించిన లైసెన్స్ లో ఇంక్లూషన్ ఉందా లేదా గ్రౌండ్ బ్యాలెన్స్ మరియు ఈ పాస్ మిషన్ బ్యాలెన్స్ సరిగా ఉన్నాయా లేదా తనిఖీలు చేసినట్లు తెలిపారు. పీసీలు లేని షాపుల యజమానుల మీద ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగినది. నకిలీ పురుగు మందులు అమ్మినట్లు రుజువైన లేదా షాపుల్లో పెట్టుకున్న షాప్ యజమానుల మీద కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఆకస్మిక దాడులు నిత్యం జరుపుతూనే ఉంటామని ,షాప్ యజమానులు నియమ నిబంధన ప్రకారం గా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ రాంజీ ,ఏఇఓ లు తదితరులు పాల్గొన్నారు.



### సహకార సంఘాలలో పట్టాలు లేని రైతులందరికీ రుణమాఫీ చేయాలనీ తుమ్మలకు వినతి పత్రం అందించిన సొసైటీ చైర్మన్


# మూల మధుకర్ రెడ్డి

**మహబూబాబాద్ అక్టోబరు 15 సూర్య న్యూస్** గతంలో ఏజెన్సీ ప్రాంతంలో మాన్యువల్ పాహానీలతో రుణాలు పొందిన గిరిజన గిరిజనేతర రైతులందరికీ రుణమాఫీ చేయాలనీ బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ని వారి క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించారు.అలాగే ఈ ప్రాంతంలో ఉండబడే రైతులకు పట్టాలు లేక రెన్యూవల్ చేసుకునే అవకాశం కూడా లేకుండా పోయిందని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. దానిపై వారు సానుకూలంగా స్పందించి వెంటనే సీఎం దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే పట్టా పాస్ పుస్తకాలు లేని రైతుల ఇతర కారుణలతో రుణమాఫీ కానీ రైతుల డేటాను తమకు సమర్పించాలని కోరారు. రుణమాఫీ కి సంబంధించి మొదటి ప్రాధాన్యత సంఘాలకే ఇస్తామని దాంతో సంఘాల బలోపేతం అవ్వడానికి అవకాశం ఉంటుందని హామీ ఇచ్చారు. బయ్యారం సంఘా పరిధిలో భూమి ఉండి పట్టాలు లేని రైతులు దాదాపు 700 నుండి 1000 మంది రైతులు రుణాలు పొందారు. వీరికి పట్టా పాస్ పుస్తకాలు లేవు కాబట్టి వీరందరి డేటాను సేకరించడానికి స్థానిక రైతులు సహకరించాలని సంఘ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి కోరారు.అలాగే ఏజెన్సీ ప్రాంతంలో ఉండే సొసైటీ చైర్మన్లు,సీఈఓ లకు సంఘంలో మాన్యువల్ పహాణి లతో రుణాలు పొంది పట్టా పాస్ పుస్తకాలు లేని రైతుల డేటాను తయారు చేసుకొని రెడీగా ఉండాలని కోరారు. అలాగే ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.వినతి పత్రం అందించిన వారిలో డిసిసిబి డైరెక్టర్ బేతంపూడి చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం,కొమ్మనపెల్లి సొసైటీ చైర్మన్ ధనియాల హనుమంతరావు,రఘునాథపల్లి సొసైటీ చైర్మన్ రఘురామ్,వెంకటాపాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదుబాబు తదితరులు ఉన్నారు.



# ఉపాధి హామీ అభివృద్ధి పనులపై గ్రామ సభ కార్యక్రమం

**ఆత్రేయపురం అక్టోబర్16 సూర్య న్యూస్:** ఉపాధి హామీ పనులపై గ్రామ సభ నిర్వాహణ రావులపాలెం మండలం పరిధిలోని ఈతకోట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం నాడు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా జరగనున్న అభివృద్ధి పనులపై మండల ఎపీఓ కవిత అధ్యక్షతనతో గ్రామ సభ నిర్వహించారు. సభ ద్వారా గ్రామంలో అనేక చోట్ల పంట చిన్న బోదెలు పలు పనులు సుమారు 75 పనులను గుర్తించినట్లు ఆమె తెలియజేశారు ఈ సందర్భంగా కవిత మాట్లాడుతు కేంద్రప్రభుత్వం యొక్క జాతీయ ఉపాధి హామీ పథకంలో ఎవరైనా పనులు చేయటకు కార్డులు పొందుటకు సంభందించిన పత్రాలను ఫీల్డ్ అసిస్టెంట్లుకు అందజేయ్యాలన్నారు ఉపాధి నిమిత్తం పనులకు హాజరైన వారు తమ తమ పనులను సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు పని చేస్తున్న ప్రదేశంలో ఉపాధి కూలీ మరణిస్తే యాభై వేలు ఇచ్చేవారన్నారు ఆధార్ కార్డులు పట్టుకెళ్లి సచివాలయంలో ఎన్ రోల్మెంట్ చేయించుకుంటే ఎవరైన హఠాత్తుగా చనిపోతే వారి కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయలు అందజేస్తారని ఆమె ఉపాధి హామీ పలు వివరాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపిటీసి బొరుసు సీతారత్నం. గ్రామ పంచాయతీ కార్యదర్శి మాడుగుల సుందర రామలక్ష్మణ శర్మ.బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గంధ్రోతువీరగోవిందరావు.తెలుగు రైతు మండల అధ్యక్షులు యర్రంశెట్టి నాగేశ్వరరావు (బుజ్జి ).టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు మిరియాల రాము. జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు యర్రంశెట్టి రాంమోహన్ రావు (రాము.గ్రామ కమిటీ అధ్యక్షులు గంధ్రోతు సత్తిబాబు.గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు జనిపిరెడ్డి వెంకటేశ్వరరావు. నాగిరెడ్డి లక్ష్మీనారా యణ. మార్గాన భాగ్యలక్ష్మి. మానే ప్రసాద్.రైతులు శిరిగినీడి గోవిందు. నరాలశెట్టి రామకృష్ణ. కోలపల్లి శ్రీనివాస్. ఫీల్డ్ అసిస్టెంట్ గెద్దం వెంకటేశ్వరరావు ఉపాధి కూలీలు. సచివాలయం ఉద్యోగులు సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### అన్న క్యాంటీన్ను ప్రారంభించిన

## గుమ్మనూరు జయరాం మరియు వెంకటశివుడు యాదవ్

**గుంతకల్లు అక్టోబర్ 16 సూర్య న్యూస్ :** ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైయస్సార్ ప్రభుత్వం లో తీసేసిన అన్న క్యాంటీన్లను మళ్లీ తెరుస్తామని ఎన్నికల ముందు హామీ ఇవ్వడం జరిగింది. అన్నమాట ప్రకారం ఆగస్టు 15వ తారీఖున రాష్ట్రంలో పలు చోట్ల అన్న క్యాంటీన్ లను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గుంతకల్లు పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ , ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి తో కలిసి గుంతకల్లు పట్టణం నందు అన్న క్యాంటీన్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట శివుడు యాదవ్ మరియు గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వంలో ఎంతోమంది పేదల కడుపు కొడుతూ అన్న క్యాంటీన్లను మూసి వేయడం జరిగిందని పేదవారి ఆకలి తీర్చడం కోసం నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం 5 రూ. లకే నాణ్యమైన భోజనాన్ని కడుపునిండా పేదలకు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అందులో భాగంగా గుంతకల్లు పట్టణం నందు అన్న క్యాంటీన్ ను ప్రారంభించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మరియు మండల టిడిపి జనసేన బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు మరియు అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కసాపురం ఈవో ను కలిసిన లక్ష్మీనారాయణ స్వామి

## దేవస్థానం వ్యవస్థాపకులు తలారి పరుశురాముడు

**గుంతకల్లు అక్టోబర్ 16 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం ఆలయ వ్యవస్థాపకులు తలారి పరుశురాముడు కసాపురం ఈవో వాణి ని మర్యాదపూర్వకంగా



కలిసి వారికి శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి శాలువాతో సన్మానించి చిత్రపటాలతో పాటు ఆలయ స్థలచరిత్ర, కుంకుమ, పసుపు ప్రసాదాలు ఇవ్వడం జరిగినది. అనంతరం పరశు రాముడు మాట్లాడుతూ నూత నంగా కసాపురం ఆలయ ఈవో గా వచ్చేసినటువంటి వాణి నీ కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానానికి వచ్చి లక్ష్మీనారాయణ స్వామి ఆశీస్సులు తీసుకోవాలనీ కోరుచు జరగబోయే రోజులలో లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం కు అనుసంధానంగా సలహాలు సూచనలు ఇవ్వాలని కోరడం జరిగినది. అనంతరం వాణి మాట్లాడుతూ తప్పకుండా లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంకు మా వంతు సహకారం ఉంటుందని తెలియ జేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హనుమాన్ సేవా సమితి అధ్యక్షులు శంకరప్ప ,మురారి ,రత్న లక్ష్మీనారాయణ స్వామి ఆలయ కమిటీ సభ్యులు సైకిల్ స్టోర్ రామకృష్ణ ,లక్ష్మీదేవి ,ఓంశాంతి ప్రసాద్ ,శివ ,రత్న, మురళి తదితరులు పాల్గొనడం జరిగినది.

### కోరుకొండ పార్టీ ఆఫీసులో

## ప్రజలకు అందుబాటులో అర్జీలు స్వీకరణ

**ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని**

**అధికారులకు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆదేశం**

**తూర్పుగోదావరి /కోరుకొండ అక్టోబర్ 16సూర్య న్యూస్:-** ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ.. సత్వర సేవలు అందించాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల





బలరామకృష్ణ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కోరుకొండ మండలం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అధికారులు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి.. పారదర్శకమైన సేవలందించాలని సూచించారు. ప్రజలే దేవుళ్ళని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మండలంలో ఉన్న వ్యవసాయ, విద్యా, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్యం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఇలా పలు శాఖల అధికారులతో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే చర్చించారు. ముఖ్యంగా త్రాగునీరు, వీధిలైట్లు, రోడ్లు, డ్రైనేజీల వంటి సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనుల గురించి సమీక్షించారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం గానీ జాప్యం గాని లేకుండా చూడాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి పలు మార్గదర్శకాలను అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ వుల్లి వీర వెంకట సత్య సూర్య కుమారి , సర్పంచ్ లు, సెక్రటరీ లు, విఆర్వోలు, మండల అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### మన బడి మన భవిష్యత్తు జిల్లాలో 655 పనులకి చెంది పాఠశాలలో

## రెండో దశలో చేపట్టిన పనుల రికార్డులు

**ఎమ్ బుక్ నిర్వహణా తీరుపై కలెక్టర్ ఆగ్రహం**

**వారం రోజుల్లో నివేదిక అందచేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశం**

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 16 సూర్య న్యూస్:** మన బడి మన భవిష్యత్తు కింద జిల్లాలో 655 పనులకి చెంది పాఠశాలలో, కళాశాలల్లో రెండో దశలో చేపట్టిన పనుల




రికార్డులు నిర్వహణ విషయంలో ఇంజనీరింగ్ సహాయకుల నిర్లక్ష్య వైఖరి ని ఉపేక్షించటం జరగదని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం నాలుగు ఇంజనీరింగ్ ఏజెన్సీస్ ఆధ్వర్యంలో చేపట్టిన " మన బడి మన భవిష్యత్తు " స్కూల్స్ తరగతి గదుల నిర్మాణం, అభివృద్ధి, మౌలిక వసతులు కల్పించడం కోసం ఖర్చుల రికార్డుల ఆడిటింగ్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో మన బడి మన భవిష్యత్తు కింద పాఠశాలల్లో పలు అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. సదరు పనులకి సంబంధించి సుమారు రూ.200 కోట్ల పనులను నాలుగు ఇంజనీరింగ్ విభాగాలు పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్, సర్వ శిక్షా అభియాన్, మునిసిపల్ శాఖల ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా సర్వ శిక్షా అభియాన్ అధికారి ఎస్ సుభాషిణి, సహాయ ఇంజనీర్లు, ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

### తుఫాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన...

# ఎమ్మార్వో చంద్రశేఖర్, ఆవులు వాసు

**విడవలూరు అక్టోబర్ 16 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గ విడవలూరు మండలం రామచంద్ర







పురం ఎస్టీ కాలనీలో ఎమ్మార్వో చంద్రశేఖర్ పర్యటించారు తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న ఇంటింటికి వెళ్లి వాళ్లకి ఎటువంటి ఇబ్బందులు పడుతున్నారో తెలుసుకొని ఎమ్మార్వో చంద్రశేఖర్ మాట్లాడుతూ పెడలూరు మండలంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా ఎక్కడ ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటున్నామని అన్ని ప్రాంతాలు పరిశీలిస్తున్నామని ఎవ్వరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని తెలిపారు. అలాగే టిడిపి నాయకులు ఆవులు వాసు మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నాము అలాగే నీరు లేకుండా ఇళ్లల్లో ఎక్కడ నీరు లేకుండా చేస్తున్నాము వండుకోను సామగ్రి తడిసినందున వాళ్లకి ఫుడ్డు కూడా ఇస్తున్నాము అవసరమైతే బయటికి రండి లేదంటే ఇంట్లోనే ఉండండి ఆవులు వాసు అన్నారు. కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తక్షణమే అందుబాటులో ఉంటామని అన్నారు.

## మోటార్ సైకిల్ స్కిడ్ యువకుడు మృతి

**గోపాలపురం అక్టోబర్ 16 సూర్య న్యూస్:** మండలంలోని హుకుం పేట, రాంపాలెం మధ్యలో మోటర్ బైక్ స్కిడ్ డై జాలపర్తి. సుధీర్(29) అక్కడక్క మృతి చెందినట్లు ఎస్సై కే.



సతీష్ కుమార్ తెలిపారు. బుధవారం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గోపవరం గ్రామం, జాలిపర్తి సుధీర్, సగ్గొండ ఆంధ్రాషుగర్స్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. ఈరోజు జ్వరం రావడంతో సెలవుపెట్టి, తన భార్య పుట్టింటికి వెళ్ళింది. సుధీర్ అత్తారింటికి కరకపాడు గ్రామం లో ఉన్న తన భార్యను తీసుకువచ్చేందుకు వెళు తుండగా మార్గమధ్యలో మోటార్ సైకిల్ స్కిడ్ అయి రాయిపై పడడంతో తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి వివాహమై 3 సంవత్సరాలు అయినది. తన భార్య జాలపర్తి దుర్గా శ్రీ, ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై. కె . సతీష్ కుమార్ తెలిపారు.

## కోరంగి పంచాయతీ కార్యదర్శిగా బిజెపి రమణ

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 16 సూర్య న్యూస్** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం కోరంగి పంచాయతీ కి కొత్తగా బాధ్యతలు స్వీకరించిన బి జె వి రమణ మీడియాతో మాట్లాడుతూ



గతంలో గాడి మొగ పంచాయతీ కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహించి ట్రాన్స్ఫర్ మీద కోరంగి పంచాయతీ కార్యదర్శి గా బాధ్యతలు చేపట్టడం జరిగిందని. కోరంగి గ్రామ పెద్దలతో, మరియు పంచాయతీ పాలకవర్గ సభ్యులతోనూ అందర్నీ కలుపుకొని గ్రామంలో ఉన్న సమస్యలు గుర్తించి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. కోరంగి గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కార్యదర్శి డేవిడ్ రాజు, మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

### గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసమే

## పల్లె పండుగ

**హొళగుంద అక్టోబర్ 16 సూర్య న్యూస్:** రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పరచడం కోసమే పల్లె పండుగ కార్యక్రమంను



ప్రవేశపెట్టిందని ఇందులో భాగంగానే జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఏపీవో భక్తవత్సలం ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా హెన్నూరు క్యాంపు గ్రామంలో సిసి రోడ్డు కోసం భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పూజా కార్యక్రమం లో హెన్నూరు గ్రామస్తులు మాట్లాడుతూ సిసి రోడ్లకు, రైతులకు మినీ గోకులం షెడ్డులను నిర్మించడం కోసం భూమి పూజ చేయడం జరిగిందన్నారు. కళ్ళు పండుగ కార్యక్రమంలో వెనుకబడిన గ్రామాల అభివృద్ధికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ యమునప్ప, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు, హెన్నూరు క్యాంపు వాసులు కొడాలి వేణు, మిక్కిలినేని రమేష్, మిక్కిలినేని శీను, సజ్జ రాఘవ కృష్ణ, రవి తదితర కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

### తెలుగు గంగ కాలువలో

## మరో యువకుడు గల్లంతు

**మహానంది అక్టోబర్ 16 సూర్య న్యూస్** మహానందిలోని అయ్యన్నగర్ తెలుగు గంగ కాలువలో ప్రమాదవశాత్తు యువకుడు గల్లంతైన ఘటన బుధవారం జరిగింది. మహానంది గ్రామం ఈశ్వర్ నగర్ కి చెందిన గౌతమ్ అనే యువకుడు మేకలను మేపేందుకు వెళ్లే క్రమంలో కాలుజారి, కాలువలో ప్రమాదవశాత్తు పడి నీటి ప్రవాహానికి కొట్టుకొని పోయినట్టుగా స్థానికులు తెలిపారు. ఆ యువకుడు కోసం గాలింపులు చర్యలు చేపట్టారు. ఈ విషయంపై మహానంది పోలీసులకు సమాచారం అందించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





### తాసిల్దారు సతీష్ ను కలిసి

## సన్మానించిన నాయకులు

**హొలగుంద అక్టోబర్ 16 సూర్య న్యూస్:** నూతన తాసిల్దార్ గా కే.సతీష్ కుమార్ బాధ్యతలు చేపట్టడంతో ఆయనను మండలంలోని పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి





ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగు సీనియర్ నాయకులు గాళి వీరభద్ర గౌడ్, జిల్లా పరిషత్ పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్మన్ ద్వార కానాధాచారి మరియు సూరప్ప, తదితరులు మాట్లాడుతూ గతంలో రెవెన్యూ కార్యాలయం ద్వారా ఎన్నో అక్రమాలు జరిగాయని వాటిని వెంటనే పరిశీలించి పరిష్కరించాలని వారుకోరారు. అంతేకాకుండా గ్రామాలలో సైతం అనేక సమస్యలు ఇప్పటిదాకా రెవెన్యూ కార్యాలయంలో విచారణ లో నిలిచిపోయాయని వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని వారు సూచించారు.

**తాసిల్దార్ ను కలిసిన వైకాపా నేతలు:-** హొళగుంద నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ కే సతీష్ ను వైకాపా నాయకులు కన్వీనర్ షఫీవుల్ల, మరియు వాల్మీకి నాయకులు సింధవాళం కృష్ణ, తదితరులు తాసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని రైతులు మరియు ప్రజల అవసరాలను బట్టి వారికి నెలకొన్న పలు సమస్యలను పరిశీలించి సత్వరమే తీర్చేందుకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు బంగ్డీ మహబూబ్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

# అన్నప్రసాద వితరణ విభాగాన్ని పరిశీలించిన ఈఓ

**శ్రీశైలం(దేవస్థానం) అక్టోబర్ 16 సూర్య న్యూస్** పరిపాలనాంశాల పరిశీలనలో భాగంగా బుధవారం ఉదయం ఈఓ డి. పెద్దిరాజు ఆకస్మికంగా అన్నప్రసాద వితరణ విభాగాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఓ అన్నప్రసాదాలను స్వీకరిస్తున్న పలువురు భక్తులతో ముఖాముఖిగా సంభాషించి అన్నప్రసాదవితరణపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. భక్తులందరు కూడా దేవస్థానం అందజేస్తున్న అన్నప్రసాదాల పట్ల పూర్తి సంతృప్తివ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వంటశాలలో బుధవారం అన్నప్రసాదవితరణకు వండిన వంటకాలను కూడా పరిశీలించారు. తరువాత ఈఓ మాట్లాడుతూ రాబోవు కార్తీకమాసంలో భక్తులరద్దీకి అనుగుణంగా అన్నప్రసాద వితరణకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్నప్రసాద వితరణలో రోజువారిగా ఉపయోగించే కూరగాయలన్నీ




తాజాగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వంటశాలను, భోజనశాలను మరియు అన్నదాన ప్రాంగణ మంతా కూడా ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తుండాలని ఆదేశించారు. అదేవిధంగా అన్న ప్రసాదాలను స్వీకరిం చేందుకు వచ్చిన భక్తులతో మర్యాదతతో మెలగాలని అన్నప్రసాద వితరణ సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా ఉదయపు వేళలో అన్నప్రసాదాల ప్రారంభంలోనూ, సాయంకాలం అల్పాహార ప్రారంభంలోనూ ఖచ్చితంగా సమయపాలనను పాటించాలని తెలిపారు. అన్నప్రసాదాలను స్వీకరించే భక్తులు అధికసమయం వేచివుండకుండా ఉండేవిదంగా ఎప్పటికప్పుడు తగు ఏర్పాట్లు చేసుకోవాలని కూడా అధికారులను ఆదేశించారు.

### శ్రీ ప్రకృతి మల్లికార్జున రావణబ్రహ్మ బ్రహ్మసూత్ర

## శివాలయ క్షేత్రం నందు కుంకుమార్చన

**కొవ్వూరు అక్టోబర్ 16 సూర్య న్యూస్ :** జిల్లాలోని కొవ్వూరు గోదావరి ఒడ్డు న ఉన్న శ్రీ ప్రకృతి మల్లికార్జున రావణబ్రహ్మ బ్రహ్మసూత్ర శివాలయ క్షేత్రం నందు రేపు అనగా 17/10/24 తేది గురువారం పౌర్ణమి సందర్భంగా సాయంత్రం 6 :30 గంటలకు మల్లికార్జున స్వామి భ్రమరాంబ దేవి (కాశీ అన్నపూర్ణమ్మ గాయత్రి అమ్మవారి ) సన్నిధిలో శ్రీ చక్రం కు భక్తులు స్వయంగా కుంకుమార్చన చేసుకునే సదవకాశం లభించును భక్తులుఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకుని శ్రీ అన్నపూర్ణమ్మ సమేత శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులు పొందగలరని కోరుకుంటూ భక్తులు పూజా సామగ్రిని వెంట తెచ్చుకోగలరు అని శివ సేవకులు తెలిపారు. పూజ సామాగ్రిని పళ్ళెము, పసుపు, కుంకుమ, అగర్బత్తి, అరటి పళ్ళు, హారతి కర్పూరం ,కొబ్బరికాయ, పువ్వులు మొదలగున్నవి తెచ్చుకోవలెను తదుపరి కుంకుమార్చన అనంతరం గోదావరి మాతకు నీరాజన కార్యక్రమం జరుగును అని శివ సేవకులు తెలిపారు.





## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మాజీ జడ్పీటిసి సభ్యులు మల్లికార్జున రత్నం చిన్న

**దుత్తలూరు అక్టోబర్ 16 సూర్య న్యూస్** తుఫాను కారణంగా గత 4 రోజులుగా పడుతున్న వర్షాలకుమండల పరిధిలోని 17 పంచాయతీల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు చీదర్ల మల్లికార్జున, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు యనమల చిన్న (రత్నం) తెలిపారు. అల్పపీడనం కారణంగా 14 వ తేదీ నుండి ఈదురు గాలులతో పాటు, వర్షాలు పడు తున్నాయి.అంతే కాకుండా మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేశారు .ఈ నేపథ్యంలో ఎలాంటి విపత్కర పరిస్థితులు తలెత్తకుండా జాగ్రత్త వహించాలి అని ఆయన అన్నారు. ఏదైనా ఇబ్బందికర పరిస్థితి ఎదురైతే ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని తెలిపారు.అలాగే లోతట్టు ప్రాంతాలలో ఉండే ప్రజలకు ఏదైనా సమస్య వచ్చిన వెంటనే , రెవిన్యూ,పోలీస్ తదితర శాఖల అధికారులకు తెలియపరచాలని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరు సమన్వయంతో విపత్తును అధిగమించేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. అలాగే ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా విపత్తు సమయంలో ప్రజలకు, అధికారులకు అండదండలుగా ఉండాలని కోరారు. పంటలు వేసిన రైతాంగం నష్ట పరిహారం చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా విపత్కర పరిస్థితుల కారణంగా ఏ సమస్య తలెత్తినా ఎదుర్కొనేందుకు సిదంగా ఉండాలని తెలిపారు.



## న్యాయ సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 15100

### ప్రజలందరూ ఉచిత జాతీయ న్యాయ సహాయం పారా లీగల్ వాలంటీర్స్ పిలుపు

**తూర్పుగోదావరి /దేవీ పట్నం అక్టోబర్ 16 సూర్య న్యూస్:** ప్రజలందరూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) ద్వారా ఉచిత న్యాయ సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్, రంపచోడవరం మండల న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్ తెల్లం శేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్,రంపచోవరం మండల న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం,దేవీ పట్నం మండల పరిధిలోని దేవీ పట్నం తహశీల్దార్ కార్యాలయంలో,ఎంపిడివో కార్యాలయంలో,ఇందుకూరు పేట పోస్ట్ అఫీస్ లో మరియు దేవి పట్నం పోలీస్ స్టేషన్లో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) గోడ పత్రికలు అవిష్కరించి అనంతరం కార్యాలయాలలో గోడలకు అతికించడం జరిగిందన్నారు. అందరికీ అందుబాటులో న్యాయానికై కృషిచేస్తుందన్నారు .కావున ప్రజలందరూ ఉచిత న్యాయ సహాయం కోసం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు అన్నారు.అలాగే ఆన్లైన్ ద్వారా దరఖాస్తు కై %ఃఃః.ఋశ్రీఃఋ.స్త్రశీఱ.ఱఅ% సంప్రదించాలన్నారు.ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.




### వాహనదారులు, త్రిబుల్ రైడింగ్, ఫోన్ డ్రైవింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా

## వాహనాలను నడపరాదు:అర్బన్ సీఐ రమేష్

**చిలకలూరిపేట అక్టోబర్ 16సూర్య న్యూస్** ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ వాహనదారులు, విద్యార్థులు, త్రిబుల్ రైడింగ్ సెల్ ఫోన్ డ్రైవింగ్, చేయరాదని చిలకలూరిపేట అర్బన్ సీఐ రమేష్ వాహనదారులను హెచ్చరించారు. బుధవారం చిలకలూరిపేట పట్టణంలోని కళామందిర్ సెంటర్, నరసరావుపేట సెంటర్,చౌత్ర సెంటర్, విజయ బ్యాంక్ వద్ద ట్రాఫిక్ నియమాలను పాటించాలని విద్యార్థులకు వాహనదారులకు తెలియజేశారు. అలాగే సెల్ ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడప రాదని లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే జరిమానా విధించడం జరుగుతుందని అర్బన్ సీఐ రమేష్ వాహనదారులకు తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తూ రోడ్డుపై కి వస్తున్నా వ్యాపారులకు, తోపుడుబండ్లను, దూరంగా ఉంచుకోమని అలాకాకుండా రోడ్డుపై ఉంచితే ట్రాఫిక్ అంతరాయం కలిగి వాహనదారులకు,నడిచి వెళ్లే ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని,తోపుడు బళ్ళు రోడ్డుపైకి రాకుండా చూసుకోవాలి అని వ్యాపారస్తులకు, తోపుడు బండ్లు పెట్టుకునే వాళ్ల ట్రాఫిక్కుకు అంతరాయం కలిగించకుండా, చూసుకోవాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అర్బన్ సీఐ రమేష్ హెచ్చరించారు.



## జీజీహెచ్ సమగ్రాభివృద్ధికి చర్యలు : జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 16సూర్య న్యూస్** ఉభయగోదావరి జిల్లాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ఓపీ బ్లాకు వద్ద ఓపీ రిసిప్ట్ ఇచ్చే విధానాన్ని జీజీహెచ్ వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓపీ పేరు నమోదు చేసుకునేందుకు వచ్చినవారితో ఎక్కడ నుంచి, ఎందు నిమిత్తం ఆస్పత్రికి వచ్చారు, ఓపీ నమోదు చేసుకోవడంలో ఎదురవుతున్న ఇబ్బందులను అక్కడ ఉన్న ప్రజలతో జిల్లా కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం ఎమర్జెన్సీ వార్డు ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, ఎంఆర్ఐ యూనిట్, ఎక్స్ రే యంత్రాల పనితీరు, కాన్సర్ విభాగంలో రేడియేషన్, కిమోథెరపీ చికిత్సల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ వార్డులలో మరుగుదొడ్లను పరిశీలించారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు ప్రతిరోజు ఫోటోలు పంపించాలని సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం న్యూరో సర్జరీ, న్యూరో మెడిసిన్ విభాగాలను పరిశీలించి అవసరమైన పరికరాలు, సిబ్బంది ఖాళీల వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో నరాల బలహీనతను గుర్తించేందుకు అవసరమైన ఎన్.సీ.ఎస్, ఈఈజీ యంత్రాల అవసరతను జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి, న్యూరో వైద్య సిబ్బంది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం



కాథ్ ల్యాబ్, ట్రామాకేర్ యూనిట్లలో అవసరమైన పరికరాలు, సిబ్బంది నియామకం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ వార్డును సందర్శించి, చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జనరల్ సర్జరీ, కార్డియాలజీ, ఆర్థోపెడిక్, గుండె జబ్బుల చికిత్స విభాగం తదితర విభాగాలను పరిశీలించి, వివిధ వార్డుల్లోకి అవసరమైన యంత్ర పరికరాలు, సిబ్బంది ఖాళీల వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఓటీ మిషన్లు, లైట్స్, ఓటీ బెడ్స్, ఏసీ, ఆపరేషన్ థియేటర్ లోని ఇతర పరికరాలు, లిఫ్ట్ సౌకర్యం, సిబ్బంది అవసరతను వివిధ విభాగాల వైద్యాధికారులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో పేరుగాంచిన ఆసుపత్రులలో కాకినాడ జీజీహెచ్ ఒకటని అన్నారు. ఇటీవలే యూఎస్ కు చెందిన వైద్య బృందం క్యాన్సర్ సంబంధించిన ప్రత్యేక శిబిరాన్ని ఇక్కడ నిర్వహించడం జరిగిందన్నారు. జిజిహెచ్ లో అనేక పనులకు సంబంధించి చొరవ తీసుకునే లక్ష్యంతో నేడు జీజీహెచ్ లోని కొన్ని విభాగాలను ఈ సందర్భంగా పరిశీలించి వివరాలు సేకరించడం జరిగిందన్నారు. ఉభయగోదావరి జిల్లాలకు ఆరోగ్యపరంగా ఉత్తమ సేవలు అందిస్తున్న జిజిహెచ్ ను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జీజీహెచ్ కు సంబంధించి ప్రాథమికంగా సర్జరీలు నిర్వహించడానికి, రోజువారీ చికిత్సలు అందించడానికి అవసరమైన యంత్ర పరికరాలు, ఓటీ బెడ్స్, లైట్స్, వెంటిలేటర్స్, ఎక్స్ రే మిషన్, ఏసీ, ఆపరేషన్ థియేటర్లు, అవసరమైన సిబ్బంది వివరాలను సేకరించడం జరిగిందన్నారు. ఈ వివరాలన్నిటిని సమగ్ర నివేదిక రూపంలో సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జీజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డా.పి.శ్రీనివాసు, ఆర్ఎంవో డా అనిత, ఎమర్జెన్సీ, ఆర్థోపెడిక్ విభాగాల అధిపతులు డా.కె. సత్యవాణి, డా. విఠల్ ఇతర విభాగల అధిపతులు, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ సీహెచ్. రత్నరాజు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఉచిత ఇసుక

**కంచికచర్ల అక్టోబర్ 16 సూర్య న్యూస్:** ప్రజలకు అవసరమైన ఇసుక, వారికి ఆమోదయోగ్యమైన ధరతో అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమీ ప్రభుత్వం చర్యలు తీసుకుంది అని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. బుధవారం నాడు కంచికచర్ల మండలం పెండ్యాల -1 ఇసుక రీచ్ (కంచల స్టాక్ పాయింట్) ప్రారంభించారు. నియోజకవర్గంలో 9 ఇసుక రీచులను పెండ్యాల -1,2 వేములపల్లి -1,2, కాసరబాద, పొక్కునూరు-1,2 ఉస్తేపల్లి ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. టన్ను ధర 232/- లు అధికారులు పేర్కొన్నట్లు ట్రాక్టర్ ఇసుక 1040/- లు, లారీ ఇసుక 2342/- లకు లభ్యం అవుతుందని తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమం సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్కల్యాణ్‌ల చలవేనని తెలిపారు. దీపావళి నుంచి ఏపీలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభించనున్నారు అని తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే సీఎం చంద్రబాబు సంక్షేమం అంటే ఏంటో చేసి చూపించారన్నారు. ప్రస్తుతం గ్రామాల అభివృద్ధికి పల్లె పండుగ పేరుతో శ్రీకారం చుట్టడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ అధికారులు,స్థానిక పార్టీ నేతలు కూటమి నాయకులు పాల్గొన్నారు.



### రాజమండ్రి సిటీ, రూరల్, నిబంధనలకు విరుద్ధంగా

## మద్యం దుకాణాలు పెట్టొద్దు

### బెల్ట్ షాప్స్ ఏర్పాటును జిల్లా అధికారులు అడ్డుకోవాలి

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 16 సూర్య న్యూస్:** నివాసప్రాంతాల మధ్యన, విద్యాలయాలకు చెంతన మద్యం దుకాణాలు ఏర్పాటు వద్దని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ అన్నారు. మద్యం వేలం పాటల్లో సిండికేట్ల ఏర్పడి మద్యం షాప్స్ ను దక్కించుకున్నాయని,వీటిలో అధికార పార్టీ నేతలే అధికంగా ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయని అరుణ్ విమర్శించారు. ఈ సిండికేట్లు బెల్ట్ షాప్స్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారని, జిల్లా అధికార యంత్రంగం వీటిపై ఉక్కు పాదం మోపాలని అరుణ్ డిమాండ్ చేశారు.మద్యం బారినుండి మహిళల ను కాపాడతామని చెప్పి ఇప్పుడు మద్యం ఏరులై పారించడానికి కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేయడం నయవంచన అని అరుణ్ మండిపడ్డారు.నిభందనలకి విరుద్ధంగా వ్యవహరించే వారిపై జిల్లా అధికార యంత్రంగం చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

## జనావాసాల మధ్య మద్యం షాపులు వద్దు

### అభ్యంతరం వ్యక్తం చేసిన కాలనీవాసులు

**హొళగుంద అక్టోబర్ 16 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో ఇటీవల ప్రభుత్వం లక్కీ డిప్ ద్వారా కేటాయించిన మద్యం షాపులను జనావసాల మధ్య కాకుండా గ్రామానికి దూరంగా ఏర్పాటు చేయాలని మండల కేంద్రంలోని 6వ వార్డు కాలనీ వాసులు గ్రామం నడిబొడ్డున ఏర్పాటు చేస్తున్న మద్యం షాప్ ల వద్ద అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కృష్ణయ్య, లక్ష్మన్న, రహీం సాబ్, గని సాబ్, జమీల్ సాబ్, పీరా సాబ్,షాలీ జీలాన్, మహిళలు గంగమ్మ,పద్మావతి దేవి, శారదమ్మ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన మద్యం షాపుల నిర్వహణలో ఊరి మధ్యలో జనావాసాల మధ్య కాకుండా, గుడి - బడిలకు దూరంగా, సచివాలయాలు, ఊరి బస్టాండ్ కు మధ్యలో ఏర్పాటు చేస్తున్నారని వాటిని వెంటనే రద్దు పరచి ఊరికి శివారులో ఏర్పాటు చేసి ప్రజలకు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలపకుండా చూడాలని అన్నారు. అంతేకాకుండా ఈ విషయంపై కాలనీవాసులో రెవెన్యూ ఎంపీడీవో పోలీసు గ్రామపంచాయతీ అధికారులకు శాతం విన్నవించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఆసీఫ్,తౌసీఫ్,మున్నా,ఆలం, తదితరులు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### నిబంధనలకు విరుద్ధంగా

## మద్యం దుకాణాలు పెట్టొద్దు

### బెల్ట్ షాప్స్ ఏర్పాటును జిల్లా అధికారులు అడ్డుకోవాలి

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 16సూర్య న్యూస్:** నివాసప్రాంతాల మధ్యన, విద్యాలయాలకు చెంతన మద్యం దుకాణాలు ఏర్పాటు వద్దని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ అన్నారు. మద్యం వేలం పాటల్లో సిండికేట్ల ఏర్పడి మద్యం షాప్స్ ను దక్కించుకున్నాయని,వీటిలో అధికార పార్టీ నేతలే అధికంగా ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయని అరుణ్ విమర్శించారు. ఈ సిండికేట్లు బెల్ట్ షాప్స్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారని, జిల్లా అధికార యంత్రంగం వీటిపై ఉక్కు పాదం మోపాలని అరుణ్ డిమాండ్ చేశారు.మద్యం బారినుండి మహిళల ను కాపాడతామని చెప్పి ఇప్పుడు మద్యం ఏరులై పారించడానికి కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేయడం నయవంచన అని అరుణ్ మండిపడ్డారు.నిభందనలకి విరుద్ధంగా వ్యవహరించే వారిపై జిల్లా అధికార యంత్రంగం చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.



### సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం డిమాండ్ ను అనుసరించి

## 24 గంటల్లో విద్యుత్ శాఖ పోల్స్ ఏర్పాట్లు

### ఆన్లైన్ ఆఫ్ లైన్ కోసం ప్రత్యేకంగా సిబ్బందిని నియమించాలి:కలెక్టర్ పి ప్రశాంతి

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్16 సూర్య న్యూస్:** జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తో కలిసి క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బందితో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఆన్లైన్ కోసం, ఆఫ్ లైన్ కోసం ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి, ఎటువంటి ఆటంకం కలగకుండా ఇసుక సరఫరా విధానం అత్యంత పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రతి పాయింట్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యాలన్నారు. రీచ్ ల వద్ద విధులను నిర్వహించే వారికి గుర్తింపు కార్డు జారీ చేసినట్లు, వారినే అనుమతించ వలసి ఉంటుందన్నారు. ఇప్పటికే ఆన్లైన్ కోసం సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది అన్నారు. అదే విధంగా ఆఫ్ లైన్ లో విధులకు హాజరైయ్యే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం చేపట్టాలని పేర్కొన్నారు. రీచ్ వైస్ పోయింట్ పర్సన్ శిక్షణా విషయములో మార్గదర్శకాలు పై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఇసుక రవాణా సదుపాయం కోసం ప్రభుత్వపరంగా ఎంప్యానల్ అయన, అదే విధంగా వినియోగదారుని ఇచ్చికాన్ని అనుసరించి స్వంతంగా వాహనం ఏర్పాటు చేసుకునే సౌలభ్యం ఉందన్నారు. ట్రాన్స్పోర్ట్ కోసం బుక్ చేసుకున్న



ఫోన్ నెంబర్ కి ఓటిపి మెసేజ్ (సందేశం) వొస్తుందని, వాటిని నిర్ధారణ చేసుకున్న తదుపరి లోడింగ్ పాయింట్ వద్ద కు అనుమతించాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు, విధుల్లో భాగంగా ఉండే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. ఆఫ్ లైన్, ఆన్లైన్ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. మానవ వనరులను సమయోచితంగా నియమించుకుని అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. మస్టర్ రోల్ తప్పనిసరిగా నిర్వహిస్తూ , లేబర్ హాజరు , పనితనం పర్యవేక్షణ కోసం చొరవ తీసుకోవాలన్నారు. ప్రైవేటు సెక్యూరిటీ ఆధ్వర్యంలో ఇసుక రిచ్ ల వద్ద స్లాట్ కేటాయింపు ను అనుసరించి క్రమబద్ధీకరణ చర్యలు తీసుకోవాలని, వాటిపై పోలీసుల పర్యవేక్షణా చెయ్యడం తప్పని సరి అన్నారు. ఈరోజు విద్యుత్ సరఫరా విషయంలో ఎలక్ట్రికల్ పోల్స్ సిద్ధం చేస్తున్నట్లు అర్డివోలు తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు కు సంబంధించిన వివరాలు పై కలెక్టర్ రీచ్ వారీగా సమీక్ష నిర్వహించారు. పోల్స్ ఏర్పాట్లు చెయ్యడం కోసం అంచనాలకు అనుగుణంగా చెల్లింపులు జరిపిన 24 గంటల్లో పోల్స్ ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆమేరకు ముందస్తుగా అంచనాలకి అనుగుణంగా మెటీరియల్ డంపింగ్ చెయ్యాల్సి ఉందన్నారు. పోల్స్ ను 24 గంటల్లో ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### ప్రత్తిపాటి శరత్ జన్మదినం సందర్భంగా

# ఉచిత మెగా వైద్య శిబిరం

**ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి పుల్లారావు**

**చిలకలూరిపేట అక్టోబర్ 16సూర్య న్యూస్** ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు కుమారుడు శరత్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. చిలకలూరిపేట తూర్పు మాలపల్లెలో తెలుగుదేశం పార్టీ, టీఎంటీ యూత్ ఆధ్వర్యంలో ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కాటూరి వైద్య కళాశాల వైద్యుల సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఈ వైద్య శిబిరాన్ని ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను ఆయన కట్ చేశారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి తమ ఇంట్లో పుట్టినరోజు వేడుకలు చేసు కునే అలవాటు ఎప్పుడూ లేదని, శరత్ కూడా ఇండియాలో లేరన్నారు. అబ్బాయి పుట్టినరోజు సందర్భంగా టీఎంటీ యూత్ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు గాను పేరుపేరునా వారందరిని అభినందిస్తున్నానని తెలిపారు. ఇక్కడున్న పేదలందరికి కాటూరి వైద్య కళాశాల ఆస్పత్రిలో ఎంటువంటి వైద్యం, శస్త్రచికిత్సలకు ఎంత ఖర్చు అయినా సీఎం సహాయ నిధి నుంచి డబ్బులు వస్తున్నాయన్నారు. ఈ శిబిరంలో నిర్వహించిన పరీక్షల్లో ఎవరికైనా వైద్యం అవసరమైనా ముందుగానే సీఎం సహాయ నిధి నుంచి డబ్బులు తీసుకొస్తున్నామని భరోసా ఇచ్చారు. ఇటీవలే వైద్య చికిత్స పొందిన ఒక కుటుంబానికి రూ.5 లక్షలు ఇవ్వాలని దరఖాస్తు పంపితే రూ.4 లక్షలు వచ్చాయని తెలిపారు. ఆ చెక్కును కూడా బాధిత కుటుంబానికి అందించా మన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. ఈ ఉచిత వైద్య శిబిరంలో దీర్ఘకాలిక జబ్బులు ఉన్నవారు ఉన్నా వారందరిని కాటూరి వైద్య కళాశాలలో పూర్తి ఆరోగ్యవంతులుగా చేసేలా సేవలు అందిస్తామని తెలిపారు. వైద్య శిబిరానికి కాటూరి సుబ్బారావు, ఆ ఆస్పత్రి నుంచి వచ్చిన వైద్యులు, సిబ్బంది అందరిని పేరుపేరునా అభినందిస్తున్నామని తెలిపారు.



# పల్నాడుకు మరో మహారోడ్డు

**కొండమోడు - పేరేచర్ల జాతీయ రహదారికి రూ.881.61 కోట్లు**

**ఎంపీ లావు కృష్ణ దేవరాయలు**

**కేంద్ర ప్రభుత్వానికి పల్నాడు ప్రజానీకం తరుపున ధన్యవాదాలు తెలిపిన ఎంపీ లావు**

**పల్నాడు అక్టోబర్ 16 సూర్య న్యూస్** జిల్లాలో కేంద్ర ప్రభుత్వం మరో మహా రోడ్డు నిర్మాణానికి రూ. 881.61 కోట్లు మంజూరు చేసిందని నరసరావుపేట ఎంపీ, పార్లమెంట్ టిడిపి పక్ష నాయకుడు లావు శ్రీ కృష్ణ దేవరాయలు వెల్లడించారు. బుధవారం ఉదయం ఢిల్లీలో అయన మాటాడారు. పల్నాడు జిల్లాలోని కొండమోడు - పేరేచర్ల జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర రవాణా %ఉ%రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ రూ. 881 కోట్లు మంజూరు చేశారని ఎంపీ పేర్కొన్నారు. ఈ రహదారిని కేంద్రం ప్రభుత్వంలోని భరత్ మాలా ప్రాజెక్టు నుండి ఎన్ హెచ్ (ఓ ) కిందకు మార్చి నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎన్నో ఏళ్ళుగా ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. ముఖ్య మంత్రిగా కొణిజేటి రోశయ్య హయం నుంచి రోడ్డు నిర్మాణం త్వరలోనే అనే ప్రచారం సాగింది, కానీ కార్య రూపం దాల్చలేదు, ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు ఈ రోడ్డు నిర్మాణం విషయంలో కేంద్ర ప్రభుత్వం తో పలుమార్లు చర్చించి పట్టు పట్టారు. శ్రీకృష్ణ దేవరాయలు కృషితోనే జాతీయ రహదారిగా గుర్తింపు పొందిన ఈ రహదారికి ఇప్పుడు మంత్రి నితిన్ గడ్కరీ నిధులు మంజూరు చేశారు. మొత్తం 49.917.కి మీ.దూరం ఉన్న ఈ 4 లైన్ల జాతీయ రహాదారి రూ. 881.61కోట్లతో పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని శ్రీ కృష్ణ దేవరాయలు తెలిపారు.

**2 బై పాస్ రోడ్లు:-** ఈ జాతీయ రహదారికి అనుబంధంగా సత్తెనపల్లి, మేడికొండురుల వద్ద బైపాస్ రోడ్లు నిర్మించనున్నారు.



### దీపావళికి ముందు ఉద్యోగులకు 3 శాతం

# డీఏ పెంపును కేంద్రం ప్రకటించింది

**రాయలసీమ కోఆర్డినేటర్ అక్టోబర్ 16సూర్య న్యూస్** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్లకు డియర్‌నెస్ అలవెన్స్ (డిఎ) మరియు డియర్‌నెస్ రిలీఫ్ (డిఆర్) 3



శాతం పెంపునకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం బుధవారం ఆమోదం తెలిపింది. తాజా పెంపుతో డిఎ లేదా డిఆర్ 50 శాతం నుండి 53 శాతానికి పెరిగింది. . ఈ పెంపుదల జూలై 1 నుంచి అమల్లోకి వస్తుంది. దీపావళికి ముందు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ నిర్ణయం పెద్ద ఉపశమనం. సుమారుగా కోటి మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్లపై ప్రభావం చూపే %ణూ% మరియు %ణ=% యొక్క ద్వివార్షిక సవరణ ద్రవ్యోల్బణం ప్రభావాలను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకుంది. . కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు %ణూ% ఇవ్వబడుతుంది, ఇది పారిశ్రామిక కార్మికుల వినియోగదారుల ధరల సూచిక (%జూ×-×ఔ%) యొక్క సగటు ఆధారంగా లెక్కించబడుతుంది, దీనిని లేబర్ బ్యూరో నెలవారీగా ప్రచురించింది, ఇది ప్రభుత్వ జీతాలు మరియు పెన్షన్‌లను నిర్ణయించడంలో కీలకమైన అంశం. .మార్చిలో, ప్రభుత్వం డియర్‌నెస్ అలవెన్స్‌ను 4 శాతానికి పెంచింది, జనవరి 2024 నుండి అమలులోకి వచ్చింది, మొత్తం డియర్‌నెస్ అలవెన్స్‌ను 46 శాతం నుండి 50 శాతానికి తీసుకువచ్చింది. ఏడవ పే కమిషన్ నివేదిక ప్రకారం, భత్యాల సంఖ్యతో సహా %ణూ% బేసిక్ పేలో 50 శాతానికి చేరుకున్న తర్వాత ఇంటి అద్దె భత్యం ఆటోమేటిక్ రివిజన్‌కు అర్హమైనది. %ఎ=ూ%తో సహా ఈ అలవెన్సులు ఈ సంవత్సరం ప్రారంభంలో పెంచబడ్డాయి, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ధృవీకరించింది. అయితే, అటువంటి సిఫార్సు తుది ఏడవ వేతన సంఘం నివేదికలో భాగం కానందున ప్రాథమిక వేతనం పెంచబడలేదు. ఇది కాకుండా, ఛత్తీస్‌గఢ్ దీపావళికి ముందు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 4 శాతం డీఏ పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి బుధవారం ప్రకటించారు. పెంపు వల్ల బేసిక్ జీతంలో 50 శాతం డీఏ అవుతుంది. ఈ పెంపు అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానుంది.


### దేవిచౌక్ లో వెలిసిన శ్రీ కనకదుర్గమ్మ వారి

# 22 వ నవరాత్రి మహోత్సవాలు

**ఊరేగింపులో పాల్గొన్న రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు**

**తూర్పుగోదావరి/ గోకవరం అక్టోబర్ 16 సూర్య న్యూస్:-** దేవిచౌక్ లో వెలిసిన శ్రీ కనకదుర్గమ్మ వారి 22 వ నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని, బుధవారం సాయంత్రం కనకదుర్గమ్మ వారి ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ ఊరేగింపు కార్యక్రమంలో విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు పాల్గొని, కార్యక్రమాన్ని ప్రారంభించి రధాన్ని లాగారు. మీరమెట్లు కొలిపే లైటింగ్, బాణసంచా కాల్పులతో కోలాటంగా, కనుల పండుగగా అమ్మవారి ఊరేగింపు సాగింది. అడుగడుగునా మహిళలు, భక్తులు హారతులు పట్టి, అమ్మవారిని దర్శించుకున్నారు.







ఊరేగింపు సందర్భంగా గరగర, గుర్రాల డాన్స్, బజరంగబలి, కేరళ డ్రమ్స్, లేడీ తీన్మార్, కోయ డాన్స్, డీజే, బ్యాండ్ మేళం తదితర సంస్కృతిక కార్యకలాపాలు అలరించాయి. రేపు ఉదయం 5 గంటల వరకు అమ్మవారు ఊరేగింపు ఎంతో వైభంగ సాగుతుందని, చిట్టి చివర బావోజీ పేట గ్రామం వద్ద కాలువలలో అమ్మవారిని నిమగ్నం చేయడం జరుగుతుందని, అమ్మవారి సేవకులు తెలిపారు. సీఐ సత్య కిషోర్, ఎస్ఐ పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా నూకేశ్వర విజయ్ కళ్యాణ్, దేవిచౌక్ కనకదుర్గ అమ్మవారి సేవకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

### సీపీఐ శాఖా సమావేశాలను

# వేగవంతం చేయండి

**భారత కమ్యూనిస్టు పార్టీ శతవార్షికోత్సవాలను జయప్రదం చేయండి**

**పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్**

**చిలకలూరిపేట అక్టోబర్ 16సూర్య న్యూస్** భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి పిలుపుమేరకు అన్ని నియోజకవర్గాల్లోనూ పట్టణ గ్రామీణ శాఖల సమావేశాలు వేగవంతంగా నిర్వహించాలని, అక్టోబరు నెలా ఖరుకు అన్ని నియోజకవర్గాల శాఖల సమావేశాలు పూర్తిచేయాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్





తెలిపారు. బుధవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి డిసెంబర్ 26వ తేదీకి 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అన్ని నియోజకవర్గాల్లోని పట్టణాల్లో గ్రామీణ శాఖలలో అన్ని శాఖల సమావేశాలు నిర్వహించి పూర్తిచేయాలని ఆయన తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ మనదేశంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను చేరదీసి వారి హక్కుల కోసం పోరాడిందని ఆనాడు సమాజంలోని కుల మత వర్గాల అంతరాలను జమీందారీ జాగిర్దారి వ్యవస్థలను రద్దు చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో భూస్వామ్య పెత్తందారులు రైతాంగం పై చేస్తున్న దౌర్జన్యాలను అరికట్టాలని కార్మికులకు కష్టజీవులకు శ్రమకు తగ్గ ఫలితం సాధించడం కోసం పోరాటం సాగించి విజయం సాధించిందని ఆయన అన్నారు. దొరల పంచన బడి జీవితమంతా జీతగాడి జీవితాన్ని అనుభవిస్తున్న పేద ప్రజలకు అండగా నిలబడి వారి జీవితాలలో వెలుగును నింపిందని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పది లక్షల ఎకరాల భూములను సెంటు కుంటాలేని పేద రైతాంగానికి పంచిందని ఆయన తెలిపారు. బ్యాంకుల జాతీయ కరణ రాజభరణాల రద్దు, భూమిలేని నిరుపేదలకు భూముల పంపిణీ చేయాలని పోరాడి విజయం సాధించిందన్నారు. అనేక వర్గాల కార్మికుల సమస్యలపై వారి కండగా నిలబడి ఎన్నో విజయాలు సాధించిందన్నారు. భూమి కోసం భుక్తి కోసం బడుగు జీవుల విముక్తి కోసం జరిగిన అనేక పోరాటాలలో కమ్యూనిస్టులు ప్రాణ త్యాగాలు సైతం చేశారన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశంలో మతోన్మాదాన్ని తీవ్రతరం చేసిందని మైనారిటీ ప్రజల భద్రతకు తీరని హాని జరుగుతోందని ఆయన విమర్శించారు. రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని ప్రత్యేక హోదా ఇస్తానని ప్రజలను నమ్మించి వంచన చేసిందని ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పుల వూబి లోకి నెట్టిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రత్యేక హోదా విభజన హామీలు సాధించుటలో గత ప్రభుత్వాలు తీవ్రంగా వైఫల్యం చెందాయని అరకొర హామీలతో కేంద్రానికి సాగిలపడి కాలం వెళ్లబుచ్చుతున్నారని ఆయన అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరుబాటలో పయనిస్తుందని అధికారంలో ఉన్నా లేకపోయినా బడుగు బలహీన వర్గాల ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపరచటమే ప్రధాన ధ్యేయమని ఆయన వివరించారు. ఈ సమావేశంలో సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, చిలకలూరిపేట నియోజకవర్గ ఇంచార్జ్ కార్యదర్శి ఎన్ సుబ్బాయమ్మ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరు బాబురావు, ఎ ఐ వై ఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి సిహెచ్ నిర్మల, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, నాయకులు కందిమళ్ళ వెంకటేశ్వర్లు, చౌటుపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అపరిష్కృత సమస్యల పరిష్కార వేదిక జనవాణి

**జనవాణితో బాధితులకు భరోసా...జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

**యలమంచలి జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్‌తో కలసి వినతులు స్వీకరించిన బాలాజి**

**చిలకలూరిపేట అక్టోబర్ 16సూర్య న్యూస్ :** ప్రజల కష్టాలను తీర్చటానికి , వారి అపరిష్కృత సమస్యల పరిష్కార వేదికగా జనవాణి నిలిచిందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. బుధవారం బాలాజి జనసేన కేంద్ర పార్టీ కార్యాలయంలో యలమంచలి జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్‌తో కలసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నేతల దాష్టీకాలకు బలైన బాధితులు, పార్టీ భూ బకాసురుల కాటుకు విలవిలలాడిన సామాన్యులు పలువురు బాధితులు వచ్చి తమ సమస్యలను అందించారు. అయిదేళ్ళపాటు నోరెత్తలేక, కళ్లెదుటే నాటి పాలకులు చేసిన అరాచకాలను పంటి బిగువున ఓర్చుకున్న రాష్ట్ర ప్రజలు ధైర్యంగా ముందుకొచ్చి తమకు జరిగిన అన్యాయాలను ఏకరవు పెట్టారు. క్రమపద్ధతిలో ప్రతి ఒక్కరినీ సమన్వయం చేసుకొని వచ్చిన వారి సమస్యలను సావధానంగా వింటూ వారిలో భరోసా కల్పించారు.



**ప్రజలకు.. అధికారులకు వారధిలా జనవాణి...** ఈ సందర్భంగా బాలాజి మాట్లాడుతూ ఎవర్ని కదిలించినా గత అయిదేళ్లుగా జరిగిన దాడులు, దాష్టీకాలు, వైసీపీ పాలకుల పాపాలు బయటపడుతున్నాయని పేర్కొన్నారు. గతంలో తమకు జరిగిన అన్యాయం పై న్యాయం కోసం ఎవరిని ఆశ్రయించాలో తెలియక, న్యాయం జరగక అనేక మంది బాధితులు జనవాణికి ఫిర్యాదు చేస్తున్నారని వెల్లడించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని వైసీపీ సాగించిన ఆరాచకాలు ఫిర్యాదుల రూపంలో వెల్లువెత్తుతున్నాయని పేర్కొన్నారు. గతంలో వైసీపీ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతనిధులు ప్రజలకు దూరంగా మసలే వారని, వారిని కలవడానికి సైతం ప్రజలు ఇబ్బందులకు గురి అయ్యేవారని వెల్లడించారు. అనేక సమస్యలకు పరిష్కారం దొరకక మధ్య వర్తులను ఆశ్రయించే వారని గుర్తు చేశారు. ప్రజలు ఎన్నుకున్న నాయకులు ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సి ఉండగా ఇందుకు విభిన్నంగా వైసీపీ ప్రజా ప్రతినిధులు వ్యవహరించారని, అందుకే వారు ప్రజాదరణ కోల్పాయారని చెప్పారు. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆలోచనల నుంచి ఉదయించిన జనవాణి... ప్రజల సమస్యలకు చక్కటి పరిష్కార వేదిక అని వెల్లడించారు.

### నైరుతి బంగాళాఖాతంలో

# కొనసాగుతున్న వాయుగుండం

**రాయలసీమ కోఆర్డినేటర్ అక్టోబర్ 16సూర్య న్యూస్** దక్షిణ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారింది. ప్రస్తుతం ఇది నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉంది. చెన్నైకి తూర్పు ఆగ్నేయంగా 320 కిలోమీటర్ల దూరంలో, నెల్లూరుకు ఆగ్నేయంగా 400 కిలోమీటర్ల దూరంలో ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. ఇది క్రమంగా పశ్చిమ వాయవ్య దిశగా పయనించి రేపు (అక్టోబరు 17) ఉదయం పుదుచ్చేరి-నెల్లూరు మధ్య తీరం దాటుతుందని పేర్కొంది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమలో నేడు అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని, కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు, మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ వివరించింది. దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమలో రేపు అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. అదే సమయంలో, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వెల్లడించింది.



# యం.కొత్తపల్లి గ్రామంలో "పల్లె పండుగ" కార్యక్రమం

**ఎన్ఆర్ఈజిఎస్ కింద రూ.49.50 లక్షల ఖర్చుతో సి.సి రోడ్ల నిర్మాణానికి శిలాఫలకం**

**ఆవిష్కరించిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**







**అనంతపురం అక్టోబర్ 16 సూర్య న్యూస్** గార్లదిన్నె మండలంలోని యం.కొత్తపల్లి గ్రామంలో "పల్లె పండుగ" కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్ఆర్ఈజిఎస్ కింద రూ.49.50 లక్షల ఖర్చుతో సి.సి రోడ్ల నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రోడ్ల నిర్మాణ పనులకు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఎంపీడీవో, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

### జిల్లాలో భారీ వర్షాల పట్ల ప్రజలు
# అప్రమత్తంగా ఉండాలి
**రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాలు :** నంద్యాల జిల్లాలో ఈనెల 16,17 తేదీల్లో భారీ వర్షాలు పడుతున్న సందర్భంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు



మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థ, విపత్తు నిర్వహణ శాఖ అధికారులు 24ఐ7 అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం, జరగకుండా నియంత్రణ చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని అతి భారీ వర్షాలు పడే ప్రాంతాలలో ప్రజలకు ముందస్తుగా సమాచారం ఇచ్చి వారిని అప్రమత్తం చేయాలన్నారు. ప్రజల మొబైల్ ఫోన్ లకు భారీ వర్షాలపై మెసేజ్ లు పంపి అలర్ట్ చేయాలన్నారు. వర్షాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. వరద ప్రవాహాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. వర్షాల వల్ల వాగులు, వంకలు పొంగే అవకాశం ఉన్నందున అధికారులంతా అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి అధికారి కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టేలా సిద్ధంగా ఉండాలని మంత్రి ఫరూక్ తెలిపారు.

### చెరువు కట్టను పరిశీలించిన
# కదిరి ఆర్డీవో


**అమడగూరు :** మండల పరిధిలోని అమడుగూరు పంచాయతీ పేరవాండ్లపల్లి గ్రామానికి చెందిన చెరువుగట్టును ఆర్డీఓ వెంకట సన్యాసి శర్మ పరిశీలించి జరగబోవు




వర్షాకాలపు తుఫాన్ వల్ల గ్రామాల నష్ట పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల రెవెన్యూ అధికారులకు హెచ్చరించారు.ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు ప్రకారంగా తహసీల్దార్ కార్యాలయంలో ప్రజల సమస్యలు ఉంటే ఫోన్ కనెక్ట్ తో ఎప్పటికీ అప్పుడు సమాచారం తెలపాలని అందుకుగాను మండల వ్యాప్తంగా ఇద్దరు వీఆర్వోలు ఇద్దరు వీఆర్ఏలు స్థానికంగా 24 గంటలు విధులు నిర్వహించాల ని ప్రతి సమస్య పై అధికారులకు తెలియజేయాలని ఆర్. డి. ఓ.సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామనాథరెడ్డి,ఎంపీడీవో మునియప్ప డిప్యూటీ ఎమ్మార్వో వెంకటరెడ్డి సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి ఆర్ ఐ ఈశ్వరయ్య పవన్ దత్తు స్వామి నాగప్ప పవన్ కుమార్ లక్ష్మీ నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

### ఎన్.హెచ్ 544డి పనులను
# వేగవంతం చేయాలి
**జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**

**అనంతపురం,** జిల్లాలో ఎన్. హెచ్ 544డి పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం







జిల్లాలోని తాడిపత్రి మండలంలోని తాడిపత్రి, ఆలూరు గ్రామం వద్ద, పుట్లూరు మండలం కొండాపురం గ్రామం వద్ద, నార్పల మండలం వెంకటంపల్లి వద్ద, సింగనమల మండలం నాయనపల్లి మరియు చక్రాయపేట గ్రామాల వద్ద, బుక్కరాయసముద్రం మండలంలో రహదారికి భూసేకరణకు వెళుతున్న గ్రామాల పరిధిలో చేపడుతున్న ఎన్. హెచ్ 544డి పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్. హెచ్ 544డి పనులను ఎలాంటి పెండింగ్ ఉంచకుండా త్వరగా చేపట్టాలన్నారు. జిల్లాలోని అనంతపురం వద్దనున్న సోముల దొడ్డి, బుక్కరాయసముద్రం, సింగనమల, నార్పల, పెద్దపప్పూరు, పుట్లూరు, తాడిపత్రి మండలాల గుండా ఎన్. హెచ్ 544డి రహదారి నిర్మించడం జరుగుతుండగా, ఆయాచోట్ల ఆగిన పనులు చేపట్టి వేగవంతంగా పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారికి భూములు కోల్పోతున్న నిర్వాసితులతో జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. నిర్వాసితులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయడం జరిగింది. భూసేకరణలో మిస్సయిన భూములను విచారించి వెంటనే ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత తహసిల్దార్ లను జేసీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారులు, ఆయా మండలాల తహసిల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాల్లో 900 మంది
**లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా తరలిస్తున్న అధికారులు...నిరంతరం పరిస్థితిని సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఆనంద్**

**పునరావాస కేంద్రాల్లో ప్రజలకు అన్ని సౌకర్యాలు...భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా జిల్లా యంత్రాంగం**

**నెల్లూరు అక్టోబర్ 16 సూర్య న్యూస్** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి జిల్లా అధికార యంత్రాంగం పటిష్ఠమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకుంది. జిల్లాకు భారీ వర్షాలు, తుఫాను ముప్పు ఉంటుందని రాష్ట్ర విపత్తుల నిర్వాహణ సంస్థ,వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికలు జారీ చేయడం తో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ , %శ్రా% కృష్ణ కాంత్ ముందుగానే జిల్లా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.దసరా సెలవులకు వెళ్లిన అధికారులు తక్షణమే విధులకు హాజరు కావాలని , సెలవు లో ఉన్న వారు సెలవులు రద్దు చేసుకుని రావాలని ఆదేశాలు ఇచ్చారు. జిల్లాలో భారీ వర్షాలు నమోదు కావడంతో జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అందరూ హెడ్ క్వార్టర్స్ లో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రతి రోజూ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్ష చేసి దిశా నిర్దేశం చేసారు. అధికారులు గ్రామ స్థాయిలో ఉండటం వల్ల ఇళ్లలోకి నీరు చేరగానే సత్వరమే స్పందించి పునరావాస కేంద్రాలకు చేర్చారు. పునరావాస కేంద్రాల్లో త్రాగునీరు,ఉదయం అల్పాహారం,రెండు పూటలా భోజనం తదితర సౌకర్యాలు కల్పించారు. జిల్లాలో ఇప్పటి వరకు 14 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి సుమారు 312 కుటుంబాల్లోని 870 మందిని తరలించారు. నెల్లూరు నగరంలో నక్కల సెంటర్ కు చెందిన 80 మందిని పీఎంఆర్ స్కూల్ కు తరలించారు.నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ బుధవారం వారికి స్వయంగా ఆహారం వడ్డించారు. జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్ ఇందుకూరుపేట







మండలం గంగ పట్నం పంచాయితీ శ్రీనివాసపురం లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. భోజనం సక్రమం గా అందుతుందో లేదో ఆరా తీశారు.ఇల్లు లేని వారికి పక్కా ఇల్లు మంజూరు చేస్తామన్నారు. జిల్లాలోని ఆయా డివిజన్లలో %=ణూ% లు,తహసీల్దార్లు స్వయంగా పర్య వీక్షిస్తున్నారు. ఆత్మకూరు, కందుకూరు, కావలి డివిజన్ పరిధిలో 312 కుటుంబాల్లోని 870 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగింది. ఆత్మకూరు డివిజన్ ఆత్మకూరు మండలంలో బండారుపల్లి గ్రామంలో మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో 5 కుటుంబాలను, అప్పారావుపాలెం గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో 15 కుటుంబాలను, కరటంపాడు గ్రామంలో అంగన్వాడి సెంటర్ లో 15 కుటుంబాలను, అనంత సాగరం మండలం పడమటి కంభంపాడు గ్రామ మండల పరిషత్ స్కూల్ లో 17 కుటుంబాలను, ఇనగలూరు పంచాయతీ కార్యాలయంలో ఐదు కుటుంబాలు, చేజర్ల మండలం పెళ్లూరు గ్రామంలో 11 కుటుంబాలను తరలించారు. నెల్లూరు డివిజన్ లోని బుచ్చిరెడ్డిపాలెం మండలం ఇసుక పాలెం గ్రామంలో మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో 38 కుటుంబాలను, ముత్తుకూరు మండలం నేలటూరు గ్రామంలో మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో 5 కుటుంబాలకు పునరా వాసం ఏర్పాటు చేశారు. కందుకూరు డివిజన్ లో ఉలవపాడు మండలం మన్నేటికోట గ్రామంలో సైక్లోన్ సెంటర్ లో 35 కుటుంబాలకు పునరావాసం ఏర్పాటు చేశారు. అల్లూరు మండలం సింగపేట గ్రామంలో 10 కుటుంబాలు, కావలి డివిజన్ పరిధిలో ముసునూరు కావలి పట్టణంలో మండల పరిషత్ స్కూల్ రెండు కేంద్రాలను ఏర్పాటు చేసి 141 కుటుంబాలకు పునరావాసం ఏర్పాటు చేశారు. కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్ లో 14 కుటుంబాలకు పునరావాసం ఏర్పాటు చేశారు. బుధవారం వరకు జిల్లాలో మొత్తం సుమారు 900 మంది ప్రజలను పునరాస కేంద్రాలకు తరలించారు. పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలకు భోజన సౌకర్యాలు త్రాగునీరు, పాలు,బెడ్షీట్లు తదితర సౌకర్యాలు జిల్లా యంత్రాంగం కల్పించింది. ఇళ్లలో నీరు తగ్గే వరకు పునరావాస కేంద్రాలలోనే ఉంచాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు.

### నకిలీ విత్తనాలతో మోసపోయిన
# రైతు గుండెపోటుతో మృతి

**వరంగల్ అక్టోబర్ 16సూర్య న్యూస్** పర్వతగిరి మండలంలోని చౌటపల్లి గ్రామంలో గుర్రం నరసయ్య 62సంవత్సరాల వయస్సుగల రైతు గుండె పోటుతో మృతి వివరాల్లోకి



వెళితే సూపర్ సీడ్ హర్యాన రాష్ట్రానికి చెందిన సీడ్ కంపెనీ వాళ్ళు వీరికీ సీడు ప్యాకెట్లు ఇచ్చింది ధరణి ఫర్టిలైజర్ పర్వతగిరి వారు మోసంచేశారు అని పెట్టిన పెట్టుబడికి దిగుబడి రాక కౌలుకిచ్చిన వ్యవసాయ భూమి డబ్బులు రావడంలేదు అని తెచ్చిన అప్పుకు డబ్బులు కట్టలేక మనోవేదనకు గురై తెల్లవారు జామున సుమారు 4గంటల సమయంలో గుండెపోటుతో రైతు మృతి చెందారు కుటుంబ పెద్దదిక్కును కోల్పోయిన భాధతో కన్నీరుమున్నీరుగా విల్లపిసున్నా కుటుంబ సభ్యులు సూపర్ సీడ్ హర్యానా కంపెనీ వాళ్ళు ఆదుకోవాలని మరియు ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యుల డిమాండ్ చేస్తున్నారు.

# ప్రోటోకాల్ అపహాస్యం పాలు...!

**మహానంది అక్టోబర్ 16సూర్య న్యూస్** మహానంది క్షేత్రంలో ప్రోటోకాల్ అపహస్య పాలు అయినట్లు విశ్వాసనీయ సమాచారం.ఒక అత్యంత ఉన్నత స్థాయి అటవీశాఖ అధికారి శ్రీశైలం టైగర్ ప్రాజెక్ట్ అభయారణ్య కన్జర్వేటర్ మహానంది క్షేత్రానికి దైవ దర్శనార్థమై వచ్చారు. కానీ నంద్యాల డివిజన్ కు చెందిన ఒక ఆటవిశాఖ అధికారి ఉన్నతాధికారి వెంట వచ్చిన ఆలయం బయటే ఉండి క్రింది స్థాయి సిబ్బందిని మాత్రం లోపలికి పంపి పూజా కార్యక్రమాలు నిర్వహించి మమ అనిపించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఇందులో మతలపు ఏమంటే ఆ ఉన్నత స్థాయి అధికారి వాహనంతో పాటు నంద్యాల డివిజన్ అధికారి కూడా వాహనాన్ని లోనికి ఆలయ ముందు భాగానికి తీసుకొని వచ్చి ఉన్నతాధికారి వాహనం పక్కనే వాహనాన్ని నిలిపారు. అసలు ఆ అధికారి ఉన్నత స్థాయి అధికారి వెంట ఎందుకు వచ్చారు ఆలయం బయట మండపాల్లో వర్షానికి తడవకుండా నిలబడి ఎందుకు ఉన్నారు అనేది చర్చనీయాంశంగా మారినట్లు తెలుస్తుంది.వర్షంలో కూడా కింది స్థాయి సిబ్బంది ఉన్నత స్థాయి అధికారి వెంట ఉన్న ఈ అధికారి మాత్రం తనకు ఏమి పట్టినట్లు వ్యవహరిస్తూ ఆలయ మండపాల వద్ద తమ క్రింది స్థాయి ఒకరిద్దరితో సిబ్బందితో కాలక్షేపం చేస్తూ వర్షానికి తడవకుండా గొడుగు పట్టించుకోని తన అహంభావాన్ని చాటుకున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.అక్కడ సీసీ కెమెరాలు ఉన్నాయని అధికారి గమనించినట్లు లేదని సమాచారం.ఈ వ్యవహారం అంతా క్షేత్రంలోని ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో నమోదయింది. దీనిపై అటవీశాఖ అధికారులు ఎలాంటి చర్యలు చట్ట పరంగా తీసుకుంటారు అనేది తేలాల్సి ఉంది.

# అనాధ బాలుడు ఆచూకీ తెలపండి

**పుట్టపర్తి :** అనాధ బాలుడైన నిఖిల్ సాయి (2 నెలల 21 రోజులు) శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి శిశు గృహ నందు సంరక్షణ కొరకై ఉంచారని, బాలునికి సంబంధించి , తల్లిదండ్రులు లేదా రక్తసంబంధీకులు పైన కనబరిచిన అబ్బాయిని తీసుకొనుటకు తగిన ఆధారాలతో వస్తె బాలుని అప్పగిస్తామని జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ సాధికారత అధికారిని బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రస్తుతం బాలుడు శ్రీ సత్య సాయి



జిల్లా పుట్టపర్తి శిశు గృహం నందు సంరక్షణ కొరకై ఉన్నాడని, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారులను సంప్రదించాలని నేటినుండి 30 రోజుల్లోపు సంప్రదించవలెనని, లేనిచో పైన కనబరిచిన అబ్బాయిని బాలల సంక్షేమ సమితి అనంతపురం వారి ద్వారా అనాధగా ప్రకటించి దత్తత నియమ నిబంధనలు 2022,బాలల న్యాయ చట్టం 2015 ప్రకారం అర్హులైన, దత్తతకోరు తల్లిదండ్రులకు చట్టబద్ధంగా దత్తత ఇవ్వబడునని, తెలిపారు మరిన్ని వివరాలకు జిల్లా మహిళా , శిశు సంక్షేమం మరియు సాధికారత అధికారిని శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి వారిని సంప్రదించాలని కోరారు.

### యం.కొత్తపల్లి గ్రామంలో...
# "పల్లె పండుగ" కార్యక్రమం
**ఎన్ఆర్ఈజిఎస్ కింద రూ.49.50 లక్షల ఖర్చుతో సి.సి రోడ్ల నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరించిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**

**అనంతపురం,** గార్లదిన్నె మండలంలోని యం.కొత్తపల్లి గ్రామంలో "పల్లె పండుగ" కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్ఆర్ఈ జిఎస్ కింద రూ. 49. 50 లక్షల ఖర్చుతో సి.సి రోడ్ల నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రోడ్ల



నిర్మాణ పనులకు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఎంపీడీవో, ఇతర అధికారులు, ప్రజాప్రతి నిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా గ్రామీణ నీటి సరఫరా శాఖ
**తాగునీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు నీటి నాణ్యత పరీక్షలు**

**వాటర్ ట్యాంకుల వద్ద తాగునీటి సరఫరాకు విద్యుత్ అంతరాయం లేకుండా జనరేటర్ల ఏర్పాటు**







**నెల్లూరు అక్టోబర్ 16సూర్య న్యూస్** జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు అప్రమత్తమై పనిచేస్తున్నారు. గత రెండు రోజుల నుండి జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున త్రాగు నీరు కలుషితమయ్యే అవకాశం ఉండటంతో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వాటర్ టెస్టింగ్ పై దృష్టి పెట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా సురక్షితమైన త్రాగునీరు అందించడానికి ల్యాబ్ సిబ్బందిని గ్రామాలకు పంపి 46 గ్రామాల్లో నీటి నాణ్యత పరీక్షలు చేపడుతున్నామని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ వెంకట రమణ తెలిపారు.. గ్రామీణ నీటి సరఫరా శాఖ డిఈ లు, ఏఈ లు ఒక్కొక్కరు 5 గ్రామాలు అధికారులు బృందాలుగా ఏర్పడి ప్రతిరోజు గ్రామపంచాయతీలో నీటి పరీక్షలు చేస్తున్నారన్నారు.. వర్షాల వల్ల త్రాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా %జ్రూా% స్కీమ్ ల వద్ద 7 జనరేటర్లు ఏర్పాటు చేశామన్నారు. వర్షాల వల్ల త్రాగునీరు కలుషితం కాకుండా సిపిడబ్ల్యూఎస్ స్కీమ్స్ వద్ద కూడా జనరేటర్లు ఏర్పాటుకు సిద్దంగా వున్నామన్నారు. భారీ వర్షాలకు విద్యుత్ సమస్యతో పార్లపల్లిలో త్రాగునీటి సమస్య ఏర్పడడంతో విద్యుత్ శాఖ సహకారంతో వెంటనే పునరుద్ధరించామని చెప్పారు. ముదివర్తి గ్రామంలో సి పి డబ్ల్యూఎస్ స్కీములను ఎస్ ఈ పరిశీలించారు. భారీ వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాన్స్కో అధికారులు గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు సంయుక్తంగా కలిసి పనిచేస్తున్నారు. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజల కోసం ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల్లో గ్రామీణ నీటిసరఫరా శాఖ అధికారులు నిరంతరం త్రాగునీటి సరఫరా చేస్తున్నామని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ వెంకటరమణ తెలిపారు.